



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 21 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 27 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## సహనం నశిస్తోంది

**అణుబాంబు దాడికీ వెనుకాడను : పుతిన్**



**రష్యా :** రెండున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధంలో ఆయుధాలు అయిపోతున్నాయ్.. చిట్టెలుకలా భావించిన ప్రత్యర్థి ఎంతకూ లొంగడం లేదు.. దానికి నుంచి పాశ్చాత్య దేశాలు మద్దతు ఆపడం లేదు. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సహనం కోల్పోయినట్లుగా తెలుస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ సాగిస్తున్న శాంతి ప్రయత్నాలు ఓ కొలిక్కిరావడం లేదు. మోదీని మించి మరే నాయకుడికీ పుతిన్ ను ఆపే శక్తి లేదు. తాజాగా ఆయన ఓ తీవ్ర హెచ్చరిక చేశారు. అణు దేశం మద్దతిస్తే సహించం.. తమపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్న దేశానికి అణు శక్తి కలిగిన మరో దేశం సహకరిస్తే దానిని తీవ్రంగా పరిగణిస్తామని పుతిన్ తేల్చిచెప్పారు. దీనివెనుక ఆయన ఉద్దేశం ఏమిటో తెలుస్తోంది. ఈ హెచ్చరిక అమెరికాను ఉద్దేశించినదే. లేదా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలకు సంబంధించినది. కాగా, అణ్వస్త్రాలు లేని దేశం చేసే దాడికి మద్దతు పలికితే.. అది రెండు దేశాలు కలిపి చేస్తున్నట్లుగా భావిస్తామని కూడా పుతిన్

మిగతా 2లో..



## కూటమిలో నామినేటెడ్ చిచ్చు


# మొదలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

నామినేటడ్ పదవులు ఇస్తున్నారు. ప్రస్తుతానికి 20 పదవులను పంచారు. అయితే.. ఈ వ్యవహారం క్షేత్రస్థా యిలో కూటమిలో కీలక పార్టీలైన టీడీపీ-జనసేనల మధ్య వివాదాలను రగిలిస్తున్నట్టు తెలుస్తోంది. పైకి అంతా బాగున్నట్టు కనిపిస్తున్నా.. అంతర్గతంగా మాత్రం కుమ్ములాటలు ప్రారంభమవుతున్నాయి. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో కూటమి పార్టీగా జనసేన 21 అసెంబ్లీ స్థానాలకు మాత్రమే పరిమితమైంది. దీనికి అప్పట్లోనే పార్టీలో విమర్శలు వచ్చాయి. ఇన్ని తక్కువ సీట్లు తీసుకోవడం ఏంటన్న చర్చ కూడా జరిగింది. అయితే.. అప్పట్లో పవన్ కల్యాణ్ దీనికి వేర్వేరు భాష్యాలు చెప్పుకొచ్చారు. ఏమీ లేని స్థాయి నుంచి ఎదుగుతున్నట్టు తెలిపారు. దీనికి సహకరించాలన్నారు. దీంతో అందరూ సర్దుకు పోయారు. టీడీపీ నుంచి నాయకులను తీసుకుని టికెట్లు ఇచ్చినప్పుడు కూడా అందరూ మౌనంగా ఉన్నారు. అయితే.. ఎన్నికల సమయంలో

మిగతా 2లో..

### బాబును అంత బాగా నమ్ముతున్నారా ?



ఆయన అనుభవం, విజన్, పరిపాలనా దక్షత. బాబు అంటే గుడ్ అడ్మినిస్ట్రేటర్ అన్న భావన అయితే అందరిలోనూ ఉంది. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ ప్రజలు బాగా నమ్ముతున్నార

మిగతా 2లో..

## మరోసారి నోరు జారిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గతంలో పలు వివాదాల్లో చిక్కుకున్నారు. తాజాగా మరోసారి నోరు జారారు. జమ్మూకాశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా జమ్మూలో రాహుల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ నోరు జారారు. వెంటనే తప్పును గ్రహించి సరిదిద్దుకోవడానికి ప్రయత్నించినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. జమ్మూలో జరిగిన సభలో మాట్లాడిన రాహుల్ గాంధీ కాశ్మీరీ పండిట్లను పీవోకే (పాక్ ఆక్రమిత కాశ్మీర్) నుంచి శరణార్థులని తప్పుగా పేర్కొన్నారు. కాశ్మీరీ పండిట్లకు గతంలో కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అనేక హామీలు ఇచ్చారని రాహుల్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ హామీలను నెరవేరుస్తామని తెలిపారు. జమ్మూకాశ్మీర్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో కాశ్మీరీ పండిట్ల గురించి మాట్లాడుతూ వారిని పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి వచ్చిన శరణార్థులని రాహుల్ గాంధీ పొరపాటున మాట్లాడారు. అంతలోనే తన తప్పును గ్రహించిన ఆయన దాన్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నించారు. క్షమించండి.. కాశ్మీరీ పండిట్లకు మన్మోహన్ సింగ్

మిగతా 2లో..

## పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి ఆయన రాజకీయం గురించి తెలియని వారు లేరు. ఆయన గత పదేళ్ళుగా రాజకీయాల్లో చురుకుగా ఉంటూ వస్తున్నారు. ఆయన దూకుడుతో కూడిన రాజకీయం చేస్తారు. అగ్గెస్సివ్ మోడ్ లో మాట్లాడుతారు. ఆయన ప్రసంగాలు ఆవేశపూరితంగా ఉంటాయి. ఇవన్నీ అందరికీ తెలిసిందే. అత్యధికులు వాటిని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. పవన్ మార్క్ పాలిటిక్స్ ఆ విధంగానే హైలెట్ అవుతూ వచ్చింది. అయితే పవన్ పదేళ్ళ పాటు సుదీర్ఘమైన పోరాటం చేసిన తరువాత అధికారం అందుకున్నారు. ఆయన టీడీపీ కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలిచి ఉప ముఖ్యమంత్రిగా కొలువు తీరారు. అధికారంలో ఉంటూ దాదాపుగా నాలుగు నెలల పాలన పూర్తి చేశారు. ఏకంగా ఉద్యోగానికే ఎసరు అయితే పవన్ కళ్యాణ్ గతంలో చేసిన దూకుడు రాజకీయం ఇపుడు మాత్రమే ప్రశ్నించబడుతోంది. అలా ఎందుకు జరుగుతోంది అన్నదే ఇక్కడ చర్చ. ఉదాహరణకు తీసుకుంటే తిరుపతి లడ్డూ అపవిత్రం అయింది అని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. అది ఇపుడు విమర్శల పాలు అవుతోంది. పవన్ కి దీక్షలు చేసే స్వేచ్ఛ లేదా అంటే లేకేమి ఆయన బ్రహ్మాండంగా చేయవచ్చు అన్న సమాధానమూ వస్తుంది. అయితే పవన్ ఇపుడు ఉన్న పరిస్థితి ఆయన ఉన్న పొజిషన్ చూసిన వారు మాత్రం దానిని తప్పు పడుతున్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా

మిగతా 2లో..

### సరిగమప సీజన్16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్




4

## కడియంలో చిరుతపులి కదలికలను గుర్తించాం

*బంధించేందుకు సీసీ కెమెరాలతో పాటు ట్రాప్ కెమెరాలను కూడా ఏర్పాటు*

*20 రోజులుగా చిరుతపులి ని బంధించేందుకు చర్యలు చేపట్టాం*

*ఆ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి*

*తూర్పుగోదావరి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్స్ భరణి, కోనసీమ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఏం.వి ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

చిరుతపులి కదలికలపై వదంతులు వ్యాప్తి చేయవద్దని తూర్పుగోదావరి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్స్ భరణి, కోనసీమ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఏం వి ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్స్ భరణి,ఏం.వి ప్రసాద్ మాట్లాడుతూ గత 20 రోజులుగా చిరుతపులిని పట్టుకునేందుకు ఫారెస్ట్ సిబ్బంది కృషి చేస్తున్నామని అన్నారు. మంగళవారం రాత్రి దివాన్ చెరువు ఫారెస్ట్ అకాడమి...ఓ ఎన్ జి సీ ఫామ్ బాక్

మిగతా 2లో..

## జగన్‌ని తిరుమలకు రానిస్తారా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో ఇపుడు అతి పెద్ద వివాదంగా శ్రీవారి లడ్డూ ప్రసాదం లో కల్తీ జరిగింది అన్నది మారింది. దీని మీద గత పది రోజులుగా అగ్గి రాజుకుంటూనే ఉంది. దానికి పరిష్కారం అయితే లేదు. ఎవరికి తోచిన తీరులో వారు ఈ అగ్నికి ఆజ్యం పోస్తున్న వారే. ఈ నేపథ్యంలో వైసీపీ ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలలో ప్రత్యేక పూజలకు ఇచ్చిన పిలుపు అదే విధంగా మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ శ్రీవారి ఆలయానికి కాలి నడకన రావడానికి నిర్ణయించుకున్న నేపథ్యంలో ఆ రోజు ఏమి జరగనుంది

మిగతా 2లో..

## హైడ్రాపై తెలంగాణ సర్కార్ మరో నిర్ణయం!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలను కాపాడడమే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే హైడ్రా పరిధిని పెంచుతూ ఆదేశాలిచ్చిన రేవంత్.. తాజాగా మరింత పవర్స్ ఇచ్చారు. ఇటీవల చట్టబద్ధత

మిగతా 2లో..

### ఎన్డీయే కూటమి పేదల ప్రభుత్వం



4

## బీఆర్ఎస్‌లో కొత్త 'పంచాయితీ'

**ఆ పార్టీ నేతల్లో ఐక్యతారాగం లోపించి పార్టీపైనే అసంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది**




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** 3గత దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా పరిస్థితి ఉండేది. ఆయన చెప్పిందే వేదం.. ఆయన చేసిందే చట్టం అన్నట్లుగా కొనసాగింది. కానీ.. ఎప్పుడైతే ఆ పార్టీ అధికారాన్ని కోల్పోం యిందో అప్పటి నుంచి సీన్ రివర్స్ అయింది. ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో ఐక్యతారాగం లోపించి.. పార్టీపైనే అసంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. గత టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌ను, ఆ పార్టీని అభిమానులు అక్కున చేర్చుకున్నారు. ఉద్యమ నేతగా కేసీఆర్ ఏ పిలుపునిచ్చినా కార్యకర్తలు, అభిమానులు దానిని సక్సెస్ చేశారు. ఉద్యమకాలం నుంచి పార్టీకి అండదండగా నిలిచారు. ఆది నుంచి పార్టీలో కేసీఆర్ చెప్పిందే నడిచింది. ఆయన చెప్పినట్లే నేతల నుంచి కింది స్థాయి నాయకుల వరకూ పాటించారు. ఏనాడూ కూడా, ఎక్కడా కూడా పార్టీలో అసంతృప్తి కనిపించిన దాఖలాలు లేవు. ఆ ఊపులోనే టీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన నేతలు ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీనామాలు చేసినా.. మరోసారి అక్కున చేర్చుకున్నారు. ఎన్నిసార్లు ఎన్నికల్లో అన్ని సార్లు ఓటు వేసి గెలిపించుకున్నారు. ఒక్క అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు.. స్థానిక సంస్థల వరకు కూడా ఎక్కడ చూసినా గులాబీ జెండాలు దర్శనమిచ్చాయి. ఉద్యమ సమయంలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లడంలోనూ కేసీఆర్ ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగారు. చివరకు ఎలాగోలా రాష్ట్రం అయితే సిద్ధించింది. రాష్ట్రం ఏర్పాటు తరువాత వచ్చిన ఎన్నికల్లోనూ కేసీఆర్‌ను బంపర్ మెజార్టీతో గెలిపించి.. ఆయనకే ముఖ్యమంత్రి హోదా దక్కేలా

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## సహనం నశిస్తోంది

పేర్కొన్నారు. అంటే.. ఉక్రెయిన్ కు మద్దతుగా ఉన్న దేశాలను ఉద్దేశించి మాట్లాడారు. పుతిన్ ఇప్పుడే కాదు.. ఉక్రెయిన్ పై యుద్ధం మొదలుపెట్టిన 2022 ఫిబ్రవరి 24 తర్వాత కొద్ది రోజులకే అణ్వాయుధాన్ని వాడతామని హెచ్చరించారు. అయితే, ఆ పరిస్థితి రాలేదు. ఇప్పుడు చేసిన హెచ్చరికలో.. తామిచ్చే జవాబు అణ్వాయుధాలతోనా? అనేది చెప్పలేదు. కాగా, ఉక్రెయిన్ కు నాటో దేశాలు పెద్దఎత్తున ఆయుధాలు అందిస్తున్నాయి. వాటితోనే ఇప్పటివరకు పోరాడుతూ వస్తోంది. తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా మరిన్ని ఆయుధాలు ఇస్తే రష్యాను ఓడిస్తామని చెప్పారు. అవి వాడితే.. నాటో ఉక్రెయిన్ కు దీర్ఘ శ్రేణి ఆయుధాలు అందించింది. వాటిని ప్రయోగిస్తే అది రష్యా-నాటో యుద్ధంగానే చూస్తామని పుతిన్ అంటున్నారు. తాము ఇచ్చే ఆయుధాలపై అమెరికా సహా నాటో దేశాలు ఉక్రెయిన్ కు కొన్ని పరిమితులు విధించాయి. వాటిలో దీర్ఘశ్రేణి ఆయుధాలు కూడా ఉన్నాయి. అయితే, రష్యా అణు మిసాయిదాలో ఇటీవల మార్పులు చేశారు. దాని ప్రకారం శత్రువులు విమానాల ద్వారా భారీ దాడులు చేయడం, క్రూజ్ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తే అణ్వస్త్రాలను వాడేందుకు రష్యా నిర్ణయం తీసుకోవచ్చు.

## కూటమిలో నామినేటేడ్ చిచ్చు

మాత్రం పార్టీ విజయానికి పని చేశారు. ఇలాంటి వారు నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. తమకు 100 శాతం స్ట్రయిక్ రేట్ వచ్చిన నేపథ్యంలో నామినెటడ్ పదవుల్లో ఆ మేరకు కేటాయింపు ఉంటుందని ఆశించారు. దీనికి సంబంధించి కొన్నాళు ్లగా పార్టీలోనూ చర్చ సాగుతోంది. చంద్రబాబు కూడా ఒక సందర్భంలో 18 నుంచి 20 శాతం వరకు పదవులను జనసేనకు ఇస్తామని ప్రకటించినట్టుగా ప్రచారం జరిగింది. మరో కూటమి పార్టీ బీజేపీకి 8 శాతం వరకు పదవులు ఇస్తామన్నారని చెప్పుకొచ్చారు. తీరా ఇప్పుడు పదవులు పంచిన తర్వాత.. ఈ శాతాలు ఎటు పోయాయన్నది ప్రశ్నగా మారి.. జనసేన నేతలకు-టీడీపీకి మధ్య దూరం పెరుగుతోంది. ప్రస్తుతం 20 పదవులను మాత్రమే పంచారు. కానీ, వీటిలో జనసేనకు చాలా చాలా తక్కువ స్థానాలే దక్కా యి. దీనిని గమనిస్తే.. తమకు మరింత అన్యాయం చేస్తున్నారన్న వాదన జనసేనలో వినిపిస్తోంది. అధినేత పవన్ మాత్రం ఇచ్చింది చాలన్నట్టుగా ఉంటున్నారన్నది నాయకుల మాట. ఈ పరిణామాలతో క్షేత్ర స్థాయిలో పార్టీల మధ్య వివాదాలు.. విభేదాలు.. ఆధిపత్య రాజకీయాలకు బీజం పడుతోంది. ఇన్నాళ్లు జనసేనలో ఉన్నా.. తమకు ఎలాంటి గుర్తింపు లేదని భావిస్తున్న వారితో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. మరి దీనిని ఎలా సరిచేస్తారో చూడాలి.

**కేసులు పెట్టించుకున్నా.. పదవులు దక్కలేదు.. రీజనేంటి..!**

దీంతో వైసీపీ హయాంలో జగన్ సర్కారుపై పోరాటం చేసిన నాయకులు పదవుల కోసం ఎదురు చూశారు. తాజాగా నామినేటెడ్ పదవుల పందేరం ప్రారంభమైంది. కూటమి సర్కారు వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు పదవుల విషయంపై పెద్ద ఎత్తున నాయకులు ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా టీడీపీ తరఫున ఎక్కువ మంది పదవులు దక్కుతాయని లెక్కలు వేసుకున్నారు. దీనికి ప్రాతిపదికగా.. ఎవరు ఎక్కువ కేసులు పెట్టించుకుంటే.. వారికే పదవులు దక్కుతాయన్న ప్రచారం కూడా జరిగింది. దీంతో వైసీపీ హయాంలో జగన్ సర్కారుపై పోరాటం చేసిన నాయకులు పదవుల కోసం ఎదురు చూశారు. అయితే.. తాజాగా ప్రకటించిన 20 పదవుల్లోనూ.. పోరాట నాయకులకు అవకాశం పెద్దగా చిక్కలేదు. దీంతో వారంతా ఇప్పుడు చంద్రబాబు వైఖరిపై రగిలిపోతున్నారు. దీనిని పసిగట్టిన సీఎం.. వారిని ఉద్దేశించి హె చ్చరికలు జారీ చేస్తున్నారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచిస్తున్నారు. ఇక, ఇప్పటికిప్పుడు వారు ఎలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం కూడా కనిపించడం లేదు. అయితే.. అంతర్గతంగా పార్టీలో మాత్రం వారు రుసరుసలాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉదాహరణకు విజయవాడకు చెందిన ఇద్దరు టీడీపీ నాయకులు నామినేటెడ్ పదవులపై భారీ ఆశలు పెట్టుకున్నారు. వీరిలో ఒకరు కొమ్మారెడ్డి పట్టాభిరాం. అప్పట్లో సీఎం జగన్‌పై తీవ్ర పదజాలంతో విరుచు కుపడిన నాయకుడిగా.. రాష్ట్ర వ్యాప్తంగా పట్టాభి పేరు మార్మోగింది. ఈ పరిణామమే టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతలు దాడి చేసేందుకు పురిగొల్పింది. అంతేకాదు.. అప్పట్లో పట్టాభిని వైసీపీ నాయకులు అరెస్టు కూడా చేశారు. దీంతో తనకు పార్టీలో మరింత గుర్తింపు లభిస్తుందని ఆయన ఆశించారు. ఇక, విజయవాడ వెస్ట్‌కు చెందిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కూడా.. ఇదే తరహా ఆశలు పెట్టుకున్నా రు. ఈయన కూడా వైసీపీ సర్కారుపైనా.. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయి రెడ్డి వంటి కీలక వైసీపీ నాయకులపైనా ఫైట్ చేశారు. నిరంతరం.. పార్టీ తరఫున బలమైన గళం కూడా వినిపిస్తున్నా రు. ఇక, చంద్రబాబు చిత్రపటానికి రక్తాభిషేకం కూడా చేశారు. ఇంత చేసినా.. ఆయనకు కూడా తాజాగా నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం దక్కలేదు. అయితే.. ఇంకా పదవుల పంపకం పూర్తి కాలేదు కాబట్టి.. వీరి ఆశలు సజీవంగానే ఉన్నాయని సీనియర్లు చెబుతున్నారు. కానీ, వీరు మాత్రం పార్టీకి గత రెండు రోజులుగా దూరంగా ఉంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## బాబును అంత బాగా నమ్ముతున్నారా ?

అనడానికి ఇది ఒక అచ్చమైన ఉదాహరణ. బాబు విషయంలో ఎన్ని విమర్శలు అయినా ఉండవచ్చు. ఆయన రాజకీయాలు చేస్తారని కూడా భిన్నమైన అభిప్రాయాలు ఉండవచ్చు. కానీ ఒకే ఒక్క విషయంలో మాత్రం ఆయనను ఇవన్నీ పక్కన నెట్టేసి కాపాడుతున్నాయి. అదే ఆయన అనుభవం, విజన్, పరిపాలనా దక్షత. బాబు అంటే గుడ్ అడ్మినిస్ట్రేటర్ అన్న భావన అయితే అందరిలోనూ ఉంది. ఉమ్మడి ఏపీలో విభజన ఏపీలో కూడా మంచి పాలనాదక్షులు అన్న దగ్గవారు తక్కువ మందే ఉన్నారు. కాంగ్రెస్ సీఎంలలో జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి అంతకు ముందు నీలం సంజీవరెడ్డి ఆ విధంగా ఖ్యాతిని సంపాదించుకున్నారు. ఇక తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయ్యాక గత నలభై ఏళ్ళలో బెస్ట్ సీఎంల లిస్ట్ తీస్తే బాబుదే అగ్ర తాంబూలం అని చెబుతారు. ఆయన క్రైసిస్ మేనేజ్మెంట్ స్కిల్స్ కానీ ఆయనకు పాలన మీద ఉన్న పట్టు కానీ ఆయన విజన్ కానీ అంతా మెచ్చుకుంటారు. ఇదిలా ఉంటే వంద రోజుల బాబు పాలన మీద సర్వేలు వస్తున్నాయి. ఆయన పాలన మీద అసంతృప్తి ఉందని అంటున్న వారూ ఉన్నారు. అయితే బాబు మీద జనాలకు నమ్మకం ఏ స్థాయిలో ఉందో చెప్పే పారా మీటర్ లాంటి ఒక విషయం ఇక్కడ ప్రస్తావించాలి. చంద్రబాబు ఏపీలో వరద సాయం కోసం ఇచ్చిన ఒకే ఒక్క పిలుపునకు స్పందించి యావత్తు ప్రజానీకం పోటీలు పడి మరీ ఆయనకు విరాళాలు వెల్లువలా ఇచ్చేశారు. వాటి విలువ చూస్తే అక్షరాలా నాలుగు వందల కోట్ల రూపాయలు. ఇంత పెద్ద మొత్తం అది కూడా వెరీ షార్ట్ పీరియడ్ లో పూలప్ కావడం అంటే ఇది చిన్న విషయం కానే కాదు, చంద్రబాబుకు ఇస్తే కనుక ఆయన కచ్చితంగా ప్రతీ పైసా సక్రమంగా వెచ్చిస్తారని దాని వల్ల ఉపయోగం జరుగుతుందని భావించే ఈ విధంగా జనాలు ఇచ్చారు అనుకోవాలి. ఈ విరాళాలు చూస్తే పాతిక యాభై వేల నుంచి మొదలు పెడితే పది నుంచి పాతిక కోట్ల దాకా పెద్ద మొత్తాలలో వచ్చాయి. దీనిని చూసిన వారు బాబు మీద నమ్మకం తోనే ఇంత పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు అని అంటున్నారు. అదే ప్లేస్ లో మరో సీఎం అయినా దేశంలో ఎవరైనా ఇలా విరాళాలు అడిగినా ఇంత పెద్ద మొత్తం అతి తక్కువ టైం లో పోగు అయ్యేది కాదు అనే అంటారు. సీఎం సీట్లో కూర్చున్న వారిని బట్టే జనాలు కూడా నమ్మి ఇస్తారు అని అంటున్నారు. ఇదొక్కటే కాదు బాబు పిలుపు ఇస్తే రెండవ మాట లేకుండా అమరావతి రాజధాని కోసం 33 వేల ఎకరాల భూములను ఇచ్చారు రైతులు. అది కూడా అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చగా మారింది. అలా కూడా ల్యాండ్ పూలింగ్ చేయవచ్చునా అన్నది కూడా అందరూ ఆలోచించేలా చేసింది. ఇదే కాదు అమరావతి కోసం తలో ఇటుకా పది రూపాయలు పెట్టి కొనండి అని గతంలో బాబు సీఎం గా ఉన్నపుడు పిలుపు ఇచ్చినా మంచి స్పందన లభించింది. ఇదంతా బాబు సంపాదించుకున్న విశ్వాసం అనే చెప్పాలి. బాబుకు క్రెడిబిలిటీ లేదు అని ప్రత్యర్థులు విమర్శలు చేస్తూ ఉంటారు కానీ బాబు దానిని ఎంత బలంగా సంపాదించుకున్నారు అన్నది ఇలాంటి సంఘటనలు చూస్తే అర్థం అవుతుంది. ఏది ఏమైనా చంద్రబాబు నాయకత్వం పట్ల ప్రజలు చూపిస్తున్న విశ్వాసం ఎన్నతగినది అనే పలు సందర్భాలలో రుజువు అయింది. మళ్ళీ మళ్ళీ అదే రుజువు అవుతోంది. చంద్రబాబుకు కూడా ఉన్న ధీమా అదే. ఆయన ప్రజల నాడిని పట్టుకున్నారు. అందుకే ఆయన హామీలు ఇచ్చి కొన్ని నెరవేర్చకపోయినా ఆయననే జనాలు ఎన్నుకుంటూ ఉంటారు. బాబు చేసేది రాజకీయం అని తెలిసినా దానికే ఓటు వేస్తారు. ఇది ఒక విధంగా బాబు చేసుకున్న అదృష్టం అని కూడా చెప్పాలి. రాజకీయాలలో ఎన్నో సంక్లిష్ట పరిస్థితులను ఎందరో ఎదుర్కొన్నారు. చంద్రబాబుకు అలాంటివి వచ్చినా అవి దూది పింజెలలా ఎగిరిపోతున్నాయి అంటే ఆయన సంపాదించుకున్న క్రెడిబిలిటీ అదేనేమో

## రాహుల్ గాంధీ

ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆర్థిక ప్యాకేజీలకు సంబంధించి 2014లో పీఓకే నుంచి వచ్చిన శరణార్థులకు చేసిన వాగ్దానాలు కూడా నెరవేరుస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. గతంలో కాంగ్రెస్ పార్టీ నేత శామ్ పిట్రోడా ఇలాగే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేసింది. కాంగ్రెస్ పార్టీ నేతలకు ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం కొత్త కాదని బీజేపీ మండిపడింది. ఈ మేరకు బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాల్వియా.. రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి శరణార్థులు ఎవరో, కాశ్మీరీ పండిట్లు ఎవరో తెలియదని.. వారికి, వీరికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు. రాహుల్ ఇక పప్పు కాదని ఇటీవల శ్యామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు.. కానీ రాహుల్ తన వ్యాఖ్యల ద్వారా తాను పప్పునేనని నిరూపించుకుంటూనే ఉన్నాడన్నారు. కాశ్మీర్ ఇంత గందరగోళంగా మారడానికి కారణమైన జవహర్ లాల్ నెహ్రూ వారసత్వాన్ని రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నారని అమిత్ మాల్వియా ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలోనూ రాహుల్ వ్యాఖ్యలపై నెటిజన్లు కామెంట్లు చేశారు. రాహుల్ గాంధీ ఎంత ఎక్కువ ప్రచారం చేస్తే బీజేపీకి అంత లాభం జరుగుతుందని ఒక నెటిజన్ వ్యాఖ్యానించారు. భారీ సెల్ఫ్ గోల్స్ వేసుకోవడంలో రాహుల్ తర్వాతే ఎవరైనా అని మరొక నెటిజన్ పోస్టు చేశాడు.

## పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు ?

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ ముందు ఏదైనా సమస్య వస్తే ఆయన దానిని అధికారిక స్థాయిలో పరిష్కరించగలిగే స్థితిలో ఉన్నారు. అధికార మంత్ర దండం ఆయన చేతిలో ఉంది. చట్టం ఆయన దగ్గర ఉంది. మరి ఇన్ని ఉంచుకుని ఆయన సామాన్యుల మాదిరిగా ఇంకా చెప్పాలీ అంటే విపక్ష పాత్రలోకి వెళ్ళి ఎందుకు ఆందోళన బాటలు పడుతున్నారు అన్నదే ప్రశ్న. ప్రాయశ్చిత్త దీక్ష సాధారణంగా ఎవరు చేసుకుంటారు అంటే తప్పు చేసిన వారు. మరి పవన్ ఏ తప్పు చేశారని ఈ దీక్ష అంటే జవాబు లేదు. ఆయన అధికారంలో ఉండగా తప్పు జరిగితే శాఖాపరమైన విచారణ జరిపించి దానికి సరైన పరిష్కారం కనుగొనాలి. అదే రాజధర్మం. అదే ప్రజలు కూడా ఆశించేది. ఇక ఆయన అధికారంలో లేని టైం లో గత ప్రభుత్వం లో తప్పులు జరిగాయి అంటే ఆ విషయంలోనూ ఒక సమగ్రమైన విచారణ జరిపించాలి. బాధ్యులను వెతికి పట్టుకోవాలి. ఒక వేళ ప్రాయశ్చిత్తం అంటూ చేస్తే ఆ తప్పులు చేసిన వారే చేయాలి. మరి పవన్ ఎందుకు ఈ దీక్షలు చేస్తున్నారు అన్నదే అర్థం కావడం లేదు అని అంటున్నారు. పైగా ఆయన రాజ్యాంగ పదవిలో ఉన్నారు అంటే సర్వ మతాలు సమానం అని చాటి చెప్పే పొజిషన్ లో ఉన్నారు అని చెప్పాలి. ఆయన ముందు ఏ మతం సమస్య అయినా ఏ వర్గం సమస్య అయినా వచ్చినా దానికి ఒకే విధంగా రాజ్యాంగంలో సూచించిన మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలా కాకుండా ఆయన ప్రాయశ్చిత్తం దీక్షలు అంటూ చేయడం అంటే అది ఒక విధంగా పలాయనవాదం కాదా అన్న చర్చ కూడా లేవనెత్తుతున్నారు. అన్నింటికీ మించి పవన్ తాను అధికారంలో ఉన్నాను అన్న దాన్ని విస్మరిస్తున్నారా అన్న చర్చ కూడా వస్తోంది. అందుకే పవన్ దీక్షా దక్షత్లా మీద ఇపుడు ప్రశ్నలు సందేహాలు వ్యక్తం చేసేవారు బాగా అధికం అవుతున్నారు. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. అధికారంలో ఉన్న వారు ఆరోపణలు చేయకూడదు, అనుమానాలు అంతకంటే వ్యక్తం చేయకూడదు, వారు ఫుల్ పవర్స్ కలిగి ఉన్నారు కాబట్టి అలా వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో వారు పరిష్కరించగలిగి ఉండాలి. కానీ అలా జరగకపోవడం వల్లనే ఇపుడు ఈ రకమైన చర్చ సాగుతోంది. రాష్ట్రంలో చూస్తే లడ్డూ ప్రసాదాల విషయంలో కల్తీ జరిగింది అన్నది ఒక ఆరోపణ. దానిని చేసిన వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు. దాని మీద బిగ్గరగా మాట్లాడుతున్న వారు ఉప ముఖ్యమంత్రి సహా కీలక నేతలు. అయితే అధికారంలో ఉన్న వారు ఆరోపణల నిగ్గు తేల్చాలి కానీ విమర్శలు ప్రతి విమర్శలతో రాజకీయం చేయడమేంటి అన్నదే ఇపుడు హాట్ డిబేట్ గా ఉంది. ఏది ఏమైనా పవన్ వ్యక్తిగత స్థాయిలో దీక్షలు చేసుకోవచ్చు కానీ ఆయన డిప్యూటీ సీఎం గా కూడా రాజ్యాంగం ప్రసాదించిన తన హక్కులను బాధ్యతలను పూర్తి స్థాయిలో డిశ్చార్జి చేస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అంటున్నారు.

## జగన్‌ని తిరుమలకు రానిస్తారా ?

అన్న ఉత్కంఠ అయితే సర్వత్రా ఉంది. సామాజిక మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి జగన్ తన నిర్ణయం ప్రకటించగానే మంత్రి పయ్యావుల కేశవ్ మీరు తిరుమలకు రానవసరం లేదని మీడియా ముఖ్యంగా ప్రకటించేశారు. మీరు అయిదేళ్ళుగా చేసిన నిర్వాకం చాలు అని కూడా అన్నారు. జగన్ నాయకత్వంలోని గత ప్రభుత్వం తిరుమలలో చేసిన తీరు వల్లనే ఇంతలా పరిస్థితి వచ్చిందని కూడా అన్నారు. ఇక్కడ పయ్యావుల కేశవ్ మాటలు చూస్తే జగన్ తిరుమలకు రావద్దు అన్న సందేశం తో పాటు తిరుమల వ్యవహారాల మీద వైసీపీ మాట్లాడే నైతిక అర్హత లేదు అనంది కూడా ఉంది. ఒక విధంగా వైసీపీ వర్సెస్ కూటమిగా సాగుతున్న ఈ వ్యవహారంలో ఎవరికి వారు పై చేయి సాధించేందుకు ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో జగన్ తిరుమలకు కాలి నడకన రావాలని అనుకోవడం ఆ పార్టీ ఆలోచన. ఆయన ఆ విధంగా చేసి శ్రీవారిని దర్శించుకుని తమ పార్టీ తప్పు ఈ విషయంలో లేదని చెప్పడమే కాకుండా ప్రస్తుత ప్రభుత్వ తీరుకు వారు శ్రీవారి లడ్డూని అపవిత్రం చేశారు అన్న దానికి ప్రాయశ్చిత్తంగా చేస్తున్న కార్యక్రమంగా ఉంది. అంటే జగన్ ప్రోగ్రాం సక్సెస్ అయితే అది కూటమి మీద బండ వేసినట్లే అవుతుంది. దాంతో ఆయన తిరుమల రాకను కచ్చితంగా అడ్డుకోవడానికి టీడీపీ అయితే చూస్తుంది అని అంటున్నారు. కానీ ఒక రాజకీయ పార్టీగా కాకుండా హిందూ సంఘాల ఆందోళన లేక లోకల్ గా భక్తుల ఆందోళన అన్న దానిని చూపించి జగన్ తిరుమల రాకను అడ్డుకుంటారా అన్న చర్చ అయితే వస్తోంది. జగన్ మాజీ సీఎం అయ్యాక తిరుమలకు రావాలనుకోవడం ఇదే మొదటిసారి. అదే సమయంలో ఈ వివాదం కనుక రాకపోయి ఉంటే ఆయన వచ్చి ఉండేవారు కాదేమో. మరో వైపు చూస్తే ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో స్వామి సన్నిధిలో విరమించుకోవడానికి పవన్ నిర్ణయించుకున్నారు. ఆయన అక్టోబర్ 2న తిరుమలకు వస్తున్నారు. అలాగే బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి అంటే అక్టోబర్ 3న చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో తిరుమలకు వస్తున్నారు. ఆ ఇద్దరి కంటే ముందే జగన్ రావడం అంటే ఒక విధంగా కూటమికి నేతలకు ఇష్టం ఉండదనే అంటున్నారు. మరి జగన్ రాకను అడ్డుకుంటారా దానికి ఉన్న అవకాశాలు ఏంటి అంటే హిందూ భక్తుల మనోభావాలను వైసీపీ సర్కార్ దెబ్బ తీసింది అని చెబుతూ స్థానికంగా ఆందోళలు జరుగుతున్న దానిని చూపించి ఇప్పటి ఉద్రిక్తతల నడుమ వెళ్లడానికి వీలు లేదు అని కూడా అనవచ్చు అని అంటున్నారు. ఇక చూస్తే మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తిరుమలలోని అఖండం వద్ద సత్య ప్రమాణం చేస్తూండగానే పోలీసులుని ఆయన్ని అక్కడ నుంచి నెట్టి పోలీసు జీపులలోకి ఎక్కించారు. ఉద్రిక్తతలు లా అండ్ ఆర్డర్ వంటి కారణాలు చూపిస్తే కనుక జగన్ ని తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించే అవకాశాలు ఎంత మేరకు ఉంటాయి అన్న చర్చ కూడా మొదలైంది ఏది ఏమైనా జగన్ తిరుమలకు రావడం అన్నది ఆ పార్టీకి సంబంధించి సత్య సంధతను నిరూపించుకునే కార్యక్రమం. ఒక విధంగా అన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్న వైసీపీకి ఇది ఒక ఊరటను ఇచ్చే కార్యక్రమం. మరి దానిని సాఫీగా సవ్యంగా జరగనిస్తారా అన్నదే చూడాలి. ఒక వేళ అలా అడ్డుకుంటే జగన్ అండ్ కో ఏమి చేస్తుంది అన్నది కూడా మరో చర్చగా ఉంది. ఏది ఏమైనా ఈ నెల 28న మాత్రం ఏపీ ఫుల్ ఫోకస్ తిరుమల మీదనే ఉండొచ్చు అన్నది అంతా అంటున్న మాట.

## మరో నిర్ణయం!

కల్పిస్తూ కేబినెట్ డిసైడ్ చేసింది. అలాగే.. పలు అదనపు అధికారాలను ఇస్తూ నిర్ణయించారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్‌ల నుంచి పలు బాధ్యతలను హైడ్రాకు అప్పగించారు. హైడ్రాను మరింత బలోపేతం చేసేందుకు మరో నిర్ణయం తీసుకుంది. అదనపు సిబ్బంది కేటాయిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా కోసం మొత్తంగా 169 మంది సిబ్బందిని కేటాయించింది. నలుగురు అడిషనల్ కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఎస్సైలు, 60 మంది కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు డిప్యూటేషన్‌పై పనిచేస్తారు. వారితోపాటే ముగ్గురు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఆరుగురు రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, సమాచారం కోసం ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు, అనలైటికల్ ఆఫీసర్, డిప్యూటీ అనలైటికల్ ఆఫీసర్, అసిస్టెంట్ అనలైటికల్ ఆఫీసర్, రీజనల్ ఫైర్ ఆఫీసర్, జిల్లా అదనపు అగ్నిప్రమాద శాఖ అధికారి, సిటీ ప్లానర్, ముగ్గురు డిప్యూటీ సిటీ ప్లానర్లు, నీటిపారుదల శాఖ ఈఈ, ముగ్గురు డీఈలు, పబ్లిక్ హెల్త్ నుంచి ఇద్దరు డీఈలు, ఆర్థిక శాఖ నుంచి ఒక డిప్యూటీ సెక్రటరీ, డిప్యూటీ కలెక్టర్, ముగ్గురు తహసీల్దార్లు, ముగ్గురు సర్వేయర్లను హైడ్రా కోసం నియమించారు. ఇటీవలే చట్టబద్ధత కోసం ప్రతిపాదించడం.. జీహెచ్ఎంసీ, రెవెన్యూ శాఖల నుంచి అధికారాలు బదలాయింపు కావడం.. తాజాగా సిబ్బందిని కేటాయించడంతో ఇక హైడ్రా మరింత దూసుకుపోనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే వందలాదిగా నిర్మాణాలు నేలమట్టం కాగా.. ఎకరాల కొద్దీ భూమిని రికవరీ చేశారు. మొన్నటి వరకు అడపాదడపా ఉన్న సిబ్బందితోనే అంతటా చేసిన హైడ్రా.. అదనపు బలగం కూడా తోడవ్వడంతో.. ఇక ఆ దూకుడు ఏ స్థాయిలో ఉంటుందోనని అక్రమార్కుల్లో భయం పెరిగిపోయింది. మరోవైపు.. ఇప్పటికే హైడ్రా విషయమై ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్నాయి. పెద్దోళ్లను వదిలి పేదలను గుడిసెలను కూల్చుతున్నారని, వారి ఆస్తులను బుగ్గి చేస్తున్నారని అంటున్నారు. పేదలు ఏడుస్తున్నా ప్రభుత్వం ఆపడం లేదని కామెంట్లు చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు, కొంత మంది ప్రజల నుంచి ఇలాంటి ప్రచారం జరుగుతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రేవంత్ రెడ్డి రోజురోజుకూ మరింత బలోపేతం చేస్తుండడం గమనార్హం

## ఆకు ఎండు తెగులు, సుడి దోమ నివారణ
# చర్యలపై అవగాహన



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలంలోని గంగల కుర్రు గ్రామంలో రైతుల సమావేశాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఏవీఎస్ రాజశేఖర్ పాల్గొని రైతులకు పంటలలో ఆకు ఎండు తెగులు, చూడు దోమ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ నందకిషోర్, రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కొత్త 'పంచాయితీ'

కార్యకర్తలు కానీ, నాయకులు కానీ కష్టపడ్డారు. అయితే.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటికీ అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని రెండు కళ్లు అన్నట్లుగా ముందుకు నడిపించారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తూనే ఏనాడూ పార్టీని ఆయన నిర్లక్ష్యం చేయలేదు. పార్టీ ఊపును మాత్రం అలాగే కొనసాగించారు. అలా.. కార్యకర్తలు, నాయకులు కూడా పార్టీని భుజాన వేసుకొని రెండుసార్లు అధికారంలోకి తీసుకొచ్చారు. అయితే.. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ నేతల్లో ఓ ప్రచారం ఉంది. ఆ పదేళ్లు కింది స్థాయి కార్యకర్తలను, నాయకులను అటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కానీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ కానీ, ఇతర ముఖ్యనేతలు పెద్దగా పట్టించుకోలేదని అపవాదు ఉంది. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకూ ఎవరూ పెద్దగా ఐడెంటిటీ ఇవ్వలేదనే అభిప్రాయం ఇప్పటికీ చాలా మంది నేతల్లో నాటుకు పోయింది. ఎంతసేపు కేసీఆర్ పార్టీని, పెద్ద తలకాయలనే పట్టించుకున్నారని.. కింది స్థాయి నాయకత్వానికి పెద్దగా భరోసా ఇవ్వలేకపోయారని మండిపడుతున్నారు. అటు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి అధినేత కేసీఆర్ కూడా తన ఫామ్‌హౌజ్ వదిలి ఇంతవరకు బయటకు వచ్చింది లేదు. కార్యకర్తలకు ధైర్యం కల్పించింది లేదు. కనీసం ఓటమిపై సమీక్షలు చేసింది లేదు. దాంతో పార్లమెంట్ ఎన్నికల్లోనూ అలాంటి చేదు ఫలితాలనే చవిచూడాల్సి వచ్చింది. కనీసం ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. దాంతో కేడర్‌లో మరింత అసంతృప్తి పెరిగింది. రెండు ఎన్నికల ఫలితాల్లోనూ పార్టీకి ఊహించని ఫలితాలు వచ్చినప్పటికీ పార్టీ పెద్దగా పట్టించుకోకపోవడం ఏంటని చాలా వరకు బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కనిపించింది. అటు.. నామినేటెడ్ పదవుల్లోనూ అన్యాయం జరిగిందనే అభిప్రాయం వారిలో ఉంది. కనీసం నేతలను కలిసేందుకు కూడా సమయం ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. కట్ చేస్తే.. రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. బీసీ కులగణన పూర్తయ్యాక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు బీఆర్ఎస్ నిత్యం జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోంది. అయితే వీటికి కూడా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతే తప్ప కేసీఆర్ వచ్చి కార్యకర్తలకు భరోసా ఇవ్వలేకపోతున్నారు. ఇదిలా ఉండగా.. అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించకోలేదని సెకండ్ కేడర్ లీడర్లు ఇప్పుడు పార్టీపై అసంతృప్తి తెలుపుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాము గుర్తుకు రాలేదని.. ఇప్పుడు పార్టీ ఓడిపోవడంతో గుర్తుకు వచ్చామా అని వారి మధ్య చర్చ నడుస్తున్నట్లు టాక్. అప్పుడు గుర్తించకుండా.. ఇప్పుడు సమావేశాలకు పిలిస్తే ఎలా వస్తామని బాహాటంగానే ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అధికారం శాశ్వతం కాదని, కార్యకర్తలు, నాయకులే పార్టీకి ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలని సమావేశాలకు రాకుండా ఉండిపోతున్నారని తెలుస్తోంది. మరోవైపు.. నిన్న హన్మకొండ జిల్లా నేతలతో సమావేశమైన కేటీఆర్ సైతం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో కార్యకర్తలను పట్టించుకోని అంశం నిజమేనని.. మరోసారి అలాటి తప్పు రిపీట్ కాకుండా చూసుకుందామని పిలుపునిచ్చారు. పార్టీకి జవసత్వాలు తీసుకొద్దామని కోరారు. కార్యకర్తలు, నాయకుల్లో ఒక్కసారిగా ఇంతటి అసంతృప్తి రావడానికి నేతలకు కూడా ఇప్పుడిప్పుడే అర్థం అవుతున్నట్లుగా కనిపిస్తోంది. రాబోతున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ సెకండ్ కేడర్ లీడర్ల నుంచి ఇలాంటి సహాయ నిరాకరణ కనిపిస్తుండడంతో పార్టీ ముఖ్యనేతలంతా ఇప్పుడు ఆలోచనలో పడ్డారని సమాచారం.

## గుర్తించాం

నుండి చిరుత కడియం చేరుకుందని తెలిపారు. మండపేట పరిధిలో ఏడిద మెర్నిపాలెం నర్సరీల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుత పులి వెళ్లలేదని కడియపులంక నర్సరీలోనే చిరుత తిరుగుతుందని తెలిపారు. ప్రజలు ఒంటరిగా తిరగకుండా నలుగురు ఐదుగురు కర్రల సహాయంతో తిరగాలని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకే నర్సరీలలో పనులు చేసుకునే ప్రజలు ఇళ్లకు చేరుకోవాలని పేర్కొన్నారు. స్థానికులకు, చిరుత పులికి ప్రమాదం లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు మాకు సహకరించాలని, కడియం రైతులు నర్సరీ మొత్తం కర్రలతో తిరగాలన్నారు. చిన్నపిల్లల ను బయటకు వదలొద్దని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తామన్నారు. దివాన్ చెరువు ప్రాంతంలో కూడా డాగ్స్ మాత్రమే ఆహారంగా తీసుకుంది, ఇక్కడ కూడా అంతే జరుగుతుందన్నారు. 9 ట్రాప్ కేజ్ ను అన్ని ప్రాంతాల నుండి తెప్పించి పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. చిరుతను బంధించేందుకు సీసీ కెమెరాలతో పాటు ట్రాప్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. దేశ వ్యాప్తంగా జనావాసల్లోకి వచ్చిన చిరుతల సంఖ్య 76 అని తెలిపారు. కడియపులంక నుంచి గోదావరి వైపు చిరుత పులి వెళిపోతే అంత ఇబ్బంది ఉండదు అయిన ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఎడిటర్ వాయిస్

## డిపాజిట్ల సంక్షోభం

బండికి రెండు చక్రాలు ఎలాగో బ్యాంకింగ్ రంగానికి డిపాజిట్లు, రుణాలు కూడా అటువంటివే. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకింగ్ రంగం సజావుగా సాగాలంటే డిపాజిట్లు, రుణాల నడక కూడా సక్రమంగా ఉండాలి.' కొద్ది రోజుల క్రితం రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ అన్న మాటలివి! బ్యాంకింగ్ రంగం డిపాజిట్ల సంక్షోభం ఎదుర్కుంటోందంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో జరిగిన రిజర్వుబ్యాంకు బోర్డు సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిపాజిట్లకు, రుణాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలని, డిపాజిట్లుగా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్ల సేకరణ కోసం ఆకర్షణీయమైన, వినూత్న పథకాలను ప్రవేశ పెట్టాలని చెప్పడంతో పాటు, మరికొన్ని సూచనలు చేశారు. రిజర్వుబ్యాంకు తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం జూన్ 2023 నాటికి మొత్తం దేశీయ డిపాజిట్లు 4.8 శాతం తగ్గినట్లు నివేదిక పేర్కొంది. 1995 తరువాత వార్షిక డిపాజిట్లలో ఈ స్థాయి తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది 43.5 శాతంగా ఉన్న కరెంటు అకౌంట్, సేవింగ్స్ అకౌంట్ (సిఎఎస్ఎ) డిపాజిట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 41 శాతానికి తగ్గాయి. ఇది దాదాపుగా కరోనా వ్యాప్తికి ముందున్న సంవత్సరాలకు సమానం! రిజర్వు బ్యాంకుతో పాటు ఎస్‌బిఐ నివేదిక కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. రానున్న రోజుల్లో ఈ క్షీణత మరింతగా కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గడానికి దారితీసిన అసలైన కారణాలను రిజర్వుబ్యాంకు గానీ, ప్రభుత్వంగానీ గుర్తించిందా అన్నదే అసలైన ప్రశ్న! ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో (ఏప్రిల్ నెలలో) రిజర్వుబ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారమే మన దేశంలో పొదుపు గణనీయంగా పడిపోయింది. దేశంలోని కుటుంబాల నికర పొదుపు 47 ఏళ్ల కనిష్టానికి పడిపోయిందని ఆ నివేదికలో రిజర్వు బ్యాంకు పేర్కొంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పైప్ లైన్లకు లీకేజీలను వెంటనే అరికట్టాలి

## - చమురు సంస్థలు కి ఆదేశం
## -జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

అమలాపురం సెప్టెంబర్ 26: డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లాలో చమురు సహజ వాయు వు నిక్షేపాలను వెలికి తీస్తూ సరఫరా చేస్తున్న సంస్థలైన గ్యాస్ అథారి టీ ఆఫ్ ఇండియా, చమురు మరియు సహజ వాయుల సంస్థ, కెయిన్ ఎనర్జీ వేదాంత తదితర సంస్థలకు సంబంధించిన పైప్ లైన్లకు లీకేజీలను ఎప్పటి కప్పుడు గుర్తించి వెంటనే అరికట్టే దిశగా చమురు సంస్థలు, జిల్లా అగ్నిమా పక స్పందన సంస్థలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదే శించారు. గురు వారం గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు జిల్లా అగ్నిమాపక స్పంద న సంస్థ అధికారులతో స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు సమా వేశం నిర్వహించి చమురు సహజ వాయు వుల వనరుల లభ్యత ప్రాంతాలు వాటిక అనుబంధంగా ఏర్పాటు చేసిన గ్యాస్ పైప్ లైన్లు, ఇంటర్మీడియట్ స్టేషన్లు, గ్యాస్ వినియోగించే కంపెనీలు, గ్యాస్ లీకేజీ లు నివారణపై తీసుకుం టున్న చర్యలు గూర్చి ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో ఉన్న అన్ని చమురు గ్యాస్ నిక్షేపాలను వెలికి తీసి సరఫరా చేస్తున్న సంస్థలు ఆయా పైప్ లైన్లను మ్యాపింగ్ చేసి జిల్లా అగ్నిమాపక స్పందన సంస్థల స్టేషన్లో కూడా అందించాలని లీకేజీ సందర్భంలో ఫిర్యాదు అందిన వెంటనే ఆ యొక్క ప్రాంతాలను సులభతరంగా గుర్తించి గ్యాస్ మంటలను త్వరితగతిన అదుపు లోనికి తెచ్చేందుకు వీలుగా ఈ మ్యాపింగ్ ఉపకరిస్తుందన్నారు. గ్యాస్ చమురు సంస్థలు వారి జంక్షన్ పాయింట్లు ఇంటర్మీడియట్ స్టేషన్లో తదితర లీకేజ్ ఏర్పడడా నికి అవకాశం ఉన్న స్పాట్లను మ్యాపింగ్ చేస్తూ నివేదిక రూపొం దించాలని ఆదేశించారు. ఒక కాపీని అగ్రిమాపక స్పందన సంస్థకు తప్పని సరిగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. పైప్ లైన్లు లీకేజీ సమ స్యలు ఉత్పన్న%శీ% కాకుండా నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు స్థానిక ప్రజానీకం ఎటు వంటి భయాందోళనలకు గురికాకుండా పైప్ లైన్లు నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్ట పర చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అగ్నిమాపక విపత్తు స్పందన అధికారి ఎన్ పార్థసారథి, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థకు చెందిన సీనియర్ మేనేజర్ సుందర్ కుమా ర్, సీనియర్ ఫైర్ సేఫ్టీ అధికారి అభిషేక్ తదిత రులు పాల్గొన్నారు

# మహిళా సాధికారత కుటుంబానికి, సమాజానికి అవసరం



ఏలేశ్వరం: విశ్వం వాయిస్ న్యూస్ మహిళా సాధికారత మారుతున్న ఆధునిక సమాజంలో కుటుంబ సమాజాభివృద్ధికి ఎంతో అవసరం అని టిడిపి నేత బొదిరెడ్డి గోపాలకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన ఏలేశ్వరం లో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన చేతి వృత్తుల స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ ఉన్నతికి పురుషులతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అర్బన్ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని కుటీర పరిశ్రమలు ప్రారంభించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు మూది నారాయణస్వామి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ కో-చైర్మన్ జొన్నాడ వీరబాబు, కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, మామిడి శ్రీను, మెప్మా టిఎంసి సాయి కుమార్, సి ఓ లు, ఆర్ పి లు ఉన్నారు.

# సీతానగరం మండలంలో పలువురిని పరామర్శించిన బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో ఇటీవల కాలంలో కాలికి శాస్త్ర చికిత్స చేయించుకున్న పంచాయితీ 8వ వార్డు సభ్యులు సుంకవల్లి శ్రీనివాస్ (చిన్న బుజ్జి)ని తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన గెద్దం చిన్న తిమ్మారావు సన్ ఆఫ్ గంగారావు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చినకొండేపూడిలో అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక ఆలయము వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పిలువబడిన తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించడం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వారి వెంట టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకు ఎండు తెగులు, సుడి దోమ నివారణ చర్యలపై అవగాహన



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు గ్రామంలో రైతుల సమావేశాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ విజయకుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏడీఏ ఏవీఎస్ రాజశేఖర్ పాల్గొని రైతులకు పంటలలో ఆకు ఎండు తెగులు, చూడు దోమ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ నందకిషోర్, రైతులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లోనే ఎంతో మేలు చేశాం

**15,16,17 వార్డుల్లో "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం**

**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్**

అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ప్రజలకు ఎంతో మేలు చేసి చూపించామని ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక 15,16,17 వార్డుల్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల పై ఆరా తీశారు. పలు ఇళ్లకు ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చదలవాడ మాట్లాడుతూ.గత ఐదేళ్లలో జగన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేసిందన్నారు.

ఇలాంటి కష్ట సమయంలోనూ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే అనేక హామీలు అమలు చేసింద న్నారు. ఓ వైపు వరదలు,మరోవైపు అనేక సవాళ్లు ఎదురైనా సీఎం చంద్రబాబు సమర్థవంతంగా ప్రభుత్వాన్నిన డిపి స్తున్నారన్నారు.

## విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ గా
# 50 వేల నుండి లక్ష రూపాయలు



**- జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్**

అమలాపురం సెప్టెంబర్ 26: ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం ద్వారా అంగన్వాడి కేంద్రాలు, అనాథాశ్రమాలు సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ గా 50 వేల నుండి లక్ష రూపాయల వరకు ప్రమాద సమయ గోల్డెన్ అవర్లో వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖల అధికారులు, వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం రూపకల్పన, అమలు విధానాలుపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఇటీవల అనాధ ఆశ్రమాలు సంక్షేమ వసతి గృహాలులో పాము కాట్లు, ఫుడ్ పాయిజన్ వంటి ప్రమాదాలు తరచుగా సంభవిస్తున్న నేపథ్యంలో సంబంధిత సంక్షేమ అధికారులు ప్రధానోపాధ్యాయులు వారి జేబు నుండి నిధులు చెల్లించకుండా హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ కొరకు ఐసిఐసిఐ లాంబార్డ్ ప్రతినిధులతో ఒప్పందం కుదిరిందని ఆయన స్పష్టంగా చేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ప్రభుత్వ ప్రవేట్ ఆసుపత్రులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకే ప్రతి ఆసుపత్రికి ముఖ్యంగా క్యాజువల్ వార్డు సీసీ కెమెరాలు అమర్చి త్వరలో దానికి కలెక్టరేట్ నందు నెలకొల్పనున్న కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి స్టోరేజీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రుల డేటాను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషనులకు మ్యాపింగ్ చేయాలని ఆయన సూచించారు. కాంటాక్ట్ నెంబర్లను సేకరించాలని తెలిపారు. తదను గుణంగా ఎటువంటి ఉల్లంఘనలు దాడులు జరిగిన తెలుసుకునేందుకు ఆధారాలు స్పష్టంగా లభ్యమవుతాయన్నారు. అదేవిధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్లు వివరాల మ్యాపింగ్ చేస్తూ వివరాలు కూడా తీసుకోవాలని ఆయన సూచించారు. దాడులు అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం ఏ విధమైన చర్యలు తీసుకుంటామో ఆయా వివరాలు సెక్షన్లతో గోడ పత్రికలను కూడా ముద్రించి ప్రదర్శించాలని ఆదేశించారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సీసీ కెమెరాలు స్క్రీనింగ్తో సక్రమంగా పనిచేసే విధంగా, స్టోరేజ్ ఉండే విధంగా కూడా చర్యలు చేపట్టాలన్నారు. వైద్యులు కూడా జవాబుదారీ తనంతో వైద్య సేవలు అందించాలని సామాజిక మాధ్యమాలలో ఎటువంటి ప్రతికూల వార్తలకు తావు ఇవ్వకుండా అంకితభావం క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. పోలీసులు నైట్ పెట్రోలింగ్ బీట్ లో ఆసుపత్రులను సందర్శిం చేందుకు మ్యాపింగ్ విధానం దోహద పడుతుందన్నారు. జరుగుతున్న అక్రమాలపై అవసరమైన సంద ర్భాలలో మెడికల్ లీగల్ కేసులు బనయించాల్సి ఉంటుందన్నారు. ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ కొరకు అన్ని సంస్థల్లో కలిపి 7,500 మంది ఉన్నారని ఆయన తెలిపారు. ఐసీఐసీఐ లాంబార్డ్ వారు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపు కొరకు గ్రూపు గుర్తింపు కార్డులు జారీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ రెండు నాటికి అంగన్వాడీలు, ఆసు పత్రులు, ఆశ్రమ పాఠశాలు, అనాథాశ్రమాలు మ్యాపింగ్ సీసీ కెమెరాలు అమరిక ప్రక్రియలు, గోడ పత్రిక రూపకల్పనతో నివేదికలను రూపొం దించాల న్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని అత్యవసర వైద్య సేవలు మ్యాపింగ్ కూడా ప్రత్యేకంగా రూపొందించాలని అన్ని సీసీ టీవీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ స్పందించే విధంగా చర్యలు గైకొనడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మూర్తి, శర్మ, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి జ్యోతిలక్ష్మి దేవి ఐసిడిఎస్ అధికారులు విజయ్ శ్రీ, రమణి, ఉమా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 28న వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులుగా
# వేణు బాధ్యతల స్వీకరణ మహోత్సవం

**విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు**

**రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మాజీ మంత్రి వేణు బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణుల సమక్షంలో వైభవంగా నిర్వహి స్తున్నామని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఈనెల 28వ తేదీన శనివారం మధ్యాహ్నం 02.30 గంటలకు రాజమహేంద్రవరం ఆనంద్ రిజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్ నందు ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుల సమక్షంలో చేపడుతు న్నామన్నారు. కావున తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన వైఎస ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, వివిధ అనుబంధ విభాగాల చైర్మన్లు, అభి మానులు, వ్యక్తిగత పిలుపుగా భావించి పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహం లో త్రాగునీటి బోరు వేయించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** సాంఘిక సంక్షేమ హాస్టల్ లో త్రాగునీటి సమస్య జటిలంగా ఉండటంతో 200 మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఉన్న బోరు పూడిపోయి నీరు సక్రమంగా రాక విద్యార్థులు కాలకృత్యాలు చేర్చుకునేందుకు కూడా వీరు లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో హాస్టల్ వార్డెన్ తాతాజీ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను సంప్రదించి హాస్టల్ యొక్క పరిస్థితిని నీటి తీవ్రతను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తెలుసుకున్న జమాల్ ఖాన్ హాస్టల్ కు స్వయంగా వెళ్లి పరిస్థితిని సమీక్షించటం జరిగింది. అనంతరం గురువారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోరు వాహనాన్ని భద్రాచలం నుంచి తెప్పించి 100 అడుగుల బోరు స్వయంగా తానే ఉండి వేయించడం జరిగింది. బోరు వేస్తున్న విషయం స్థానిక ఎంపీడీవో రవికుమార్ తెలుసుకొని బోరు ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వ ఉద్యోగి వార్డెన్ స్థాయి వ్యక్తి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లి నందుకు నేడు 60 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమన్నారు. స్థానిక సమస్యలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు సమస్యలు చెప్పిన వెంటనే స్పందించి స్తూ ప్రజల సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలకు కలిగే సమస్యలను తన సమస్యలుగా భావించి తానే స్వయంగా వెళ్లి పరిస్థితిని గమనించి తమ సిబ్బంది ద్వారా ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న వైద్యులు జమాల్ ఖాన్ సేవలు అభినందనీయమన్నారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల వారి కలలను క్రమశిక్షణతో మెలగాలని మంచినీరుల అందరికీ ఉపయోగపడేలా సమాజంలో నడుచు కోవాలని నీరు ఎంత ముఖ్యమో సమాజంలో యువత కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉంటారని నేటి




యువకులే నాటి మంచి సంఘ నాయకులు అవుతారని మంచి పనులను అలవాటు చేసుకుంటూ చెడు పనులకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడేలా తయారవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వరద ముంపు గురై గత సంవత్సరం పాడైన బోర్ ను కూడా 6000 రూపాయల వ్యయంతో ప్రెస్సింగ్ చేయడం జరిగింది. హాస్టల్ విద్యార్థుల త్రాగునీటిసమస్య ను పరిష్కరించినందుకుగాను జమాల్ ఖాన్ను విద్యార్థులు హాస్టల్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ సెప్టెంబర్/27/2024

04

www.viswamvoice.com


## సరిగమప సీజన్16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్

# ఐకాన్ గ్రాండ్ లాంచ్

**డ్యాన్సింగ్,సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీతెలుగు**

**జీతెలుగులో ఆదివారం సాయంత్రం 6 గంటలకు, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్,నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న,సా.6:00 ప్రారంభం,అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాల ను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా,సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించ నున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ - అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ,అసాధారణ ప్రతిభావంతుల కు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

## మార్గాని భరత్ దిగజారాడు

# మాటలు మానుకో

*ఎంపీ నుంచి సిటికి అధ్యక్షుడిగా నీ స్థాయి*

*ఏడాది తర్వాత అమ్మఒడి అమలు చేసిన మీరా మా ప్రభుత్వాన్ని విమర్శించేది..?*

*మీరు పెన్షన్ రూ.250 వంతున పెంచితే మేం ఒకేసారి రూ.1000 పెంచి పంపిణీ చేశాం*

*దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం*

*తల్లికి వందనం విధివిధానాలు రూపొందిస్తున్నాం*

*మహిళా శక్తి అమలు చేస్తాం : బుడ్డిగ , ఇన్నమూరి ధ్వజం*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత అమ్మ ఒడి పథకం అమలు చేసిందన్న విషయాన్ని మరిచిపోయిన రాజమండ్రి సిటీ వైసీపీ అధ్యక్షుడు మార్గాని భరత్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏమి చేసిందని అడగడం హాస్యాస్పదమని ఉమా మార్కండేయ స్వామి ఆలయం మాజీ ఛైర్మన్ యిన్నమూరి దీపు, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు తిరుమల లడ్డూ విషయంలో ఆరోపణలు చేస్తున్నారని అనడానికి భరత్ కు సిగ్గులేదా అని ప్రశ్నించారు. వైసీపీ హాయాంలో కొనుగోలు చేసిన నెయ్యిలో పందికొవ్వు, ఆవు కొవ్వు కలిసిందని ల్యాబ్ నివేదికతో అడ్డంగా దొరికి పోయిన వైసిపి దొంగలు భక్తుల నుంచి ఎదురవుతున్న ఛీత్కారాలను, నిరసనలను తట్టుకోలేక కూటమి ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు చేస్తున్నారని, వారిలో సింగిల్ సినిమా హీరో, సింగిల్ టైం ఎంపీ మార్గాని భరత్ ఒకరని ధ్వజమెత్తారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక రూ.10 లక్షల కోట్లు అప్పుచేసి కూడా పెన్షన్ రూ.1000 పెంచడానికి నానాపాట్లుపడి రూ.250 వంతున ఐదేళ్ళకు గాని వెయ్యి పెంచలేదని గుర్తు చేశారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీపై తొలి సంతకం చేసి 25 వేల టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిందన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు రూ.5 కే భోజనం, టిఫిన్ ఇస్తోందన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తోందని, తల్లికి వందనం అమలు చేయడానికి విధివిధానాలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం త్వరలో అమలవుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్ సదుపాయం త్వరలో కల్పిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో నే ఎన్నో మంచి పనులు చేసిందని అందుకే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే చెబుతున్నారని చెప్పారు. గోదావరి గట్టు మీద హాస్య నటుడు రేలంగి వెంకట్రామయ్య విగ్రహావిష్కరణ ఆరునెలలు జాప్యమవడానికి మార్గాని భరత్ రామ్ కారణమని మండిపడ్డారు. అదే సామాజిక వర్గానికి చెందిన భరత్ హాస్యనటచక్రవర్తి రేలంగి విగ్రహం ఏర్పాటు కాకుండా మోకాలడ్డడం నిజంకాదా అని నిలదీశారు. ఇన్నమూరి దీపు మాట్లాడుతూ భరత్, తాను ఒకే డివిజన్ కు చెందిన వారమని ఎంపీగా పోటీ చేసిన భరత్ కు అవార్డులో మెజారిటీ ఇవ్వకుండా ప్రజలు ఛీ కొట్టారని అన్నారు. ఇటీవల ఎన్నికల్లో రాజమండ్రి సిటీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే మళ్ళీ అదేవార్డు ప్రజలు రెండోసారి కూడా ఓట్లు వేయలేదని ఎద్దేవా చేశారు. అదే వార్డులో భరత్ కార్పొరేటర్ గా తనపై పోటీ చేయాలని దీపు సవాల్ చేశారు. అయినా భరత్ గెలవరని జోస్యం చెప్పారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు కదలి రామకృష్ణ, తంగెళ్ళ బాబీ, కరగాని వేణు, మళ్ల వెంకట రాజు, పిల్లి శ్యామ్, కడియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి

# పేదల ప్రభుత్వం

**ముంపు బాధితులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఆర్థిక సహాయం అందజేత**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్డీయే కూటమి పేదల ప్రభుత్వమని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదల నేపథ్యంలో గోదావరి లంకల్లో ఉండే 54 మత్స్యకార కుటుంబాలకు చందా సత్రంలో పునరావాసం ఏర్పాటు చేసి వారికి నిత్యావసర వస్తువులు గతంలోనే అందించడం జరిగింది. అయితే ఆ 54 కుటుంబాలకు ప్రభుత్వం అందించిన రూ. 5.40 లక్షలను ముంపు బాధితులకు గురువారం మధ్యాహ్నం చందా సత్రంలో అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల కష్టాలను తెలుసుకునేదే ఎన్డీయే ప్రభుత్వమన్నారు. పేదలను ఎప్పుడూ ఆదుకోవాలనే చూస్తుందన్నారు. ముంపు బాధితులకు బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర సరుకులు ఇవ్వడం అనేది ఆనవాయితీ అన్నారు. అయితే బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 10 వేలు చొప్పున బాధిత కుటుంబాలకు అందించారని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా చంద్రబాబు నాయుడు పెన్షన్లు పెంచడం, బాధితులను ఆదుకోవడం తదితర అంశాలను అర్థం చేసుకోవాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, యిన్నమూరి దీపు, నల్లం శ్రీను, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, తవ్వా రాజా, శెట్టి జగదీష్, మండవిల్లి శివ, శెట్టి జగదీష్, ముత్యం సత్తిబాబు, వెంకన్న, జయరామ్, లీల, రెవెన్యూ అధికారుల, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు చాంబర్ ట్రస్టు

# రూ.లక్ష ఆర్థిక సహాయం

***ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు చెక్కు అందించిన బాలనాగు బలేష్ గుప్తా***

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఇటీవల సంభవించిన తుపాను,వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించింది. రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ అయిన గౌతమఘాట్ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు తమ ఉచిత సేవాకార్యక్రమాల్లో భాగంగా రూ.లక్ష చెక్కును ట్రస్టు కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా చేతుల మీదుగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు చాంబర్ ట్రస్టు పెద్దమనసుతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ప్రతినిధులు మిగతా ప్రాంతాల్లోని వర్తకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షులు మద్దుల మురళీకృష్ణ,యియ్యపు మురళీధర్, కోసూరి సుబ్బరాజు, సహాయ కార్యదర్శులు యలమర్తి బాబు,దేవత సుధాకర్, డైరెక్టర్లు బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు,లక్కోజు వీరభద్రరావు, (లక్కోజి), మండవిల్లి రాజా,శ్రీఘాకొల్లి సీతారామాంజనేయులు, రాయవరపు గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్ల గోదాముల

# భద్రతకై పటిష్ట చర్యలు తీసుకోలి

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** సెప్టెంబర్ 26: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీప్యాట్ల గోదాముల భద్రతకై పటిష్ట చర్యలు. తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎన్నికల రెవెన్యూ సిబ్బంది తదితర విభాగాల అధికా రులను ఆదేశించారు ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తు నందు ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వివి ప్యాట్ లను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతిని ధులతో కలిసి గోదాముల యొక్క తాళాల సీల్లు పరిశీలించి అనంతరం గోదామును తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడు తున్న అన్ని చర్యలను పరిశీలించి, అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి త్రైమాసికానికి సం బంధించి ఈవీఎం, వీవీ ప్యాట్ గోదా మును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపి స్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు. ఈ కార్యక్ర మంలో రాజకీయ పార్టీల తరఫున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్డి నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ముమ్మిడివరం తాసిల్దార్ ఎంవి సుబ్బలక్ష్మి, ఆర్. ఐ. పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ బేకరీ

# కేకులు తినకూడదు

**కోకో ఫెడ్ ఛైర్మన్ అరిగెల బలరామమూర్తి**



అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ : అంబాజీపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థి వినియోగదారుల క్లబ్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి హై స్కూల్ హెచ్ఎం కదలి సాయిరాం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంనికి కోకోఫేడ్ ఛైర్మన్ అరిగెల బలరామమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వినియోగదారుల హక్కులు పరిరక్షణ అంశాన్ని అందరూ తెలుసుకోవాలని తెలిపారు. వినియోగదారు లేకుంటే ఉత్పత్తి పంపిణీ వ్యవస్థలే లేవని వినియోగదారి రారాజుని అని మహాత్మా గాంధీ చెప్పారని బలరామ్మూర్తి అన్నారు. ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ బేకరీ కేకులు తిని విద్యార్థులు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో వి యస్ ఎమ్ మాస్టారు, ఆర్ ఐ ఇబ్రహీం, కన్స్యూమర్ డైరెక్టర్ రమణం రాము, బేగం , ఆనంద్ కుమార్ వగైరా పాల్గొన్నారు.

# 28న గోకవరం బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : 28తేదీన శనివారం ఉదయం10 గంటలకు రాజమండ్రి గోకవరం బస్టాండ్ నందు మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రిటిష్ కౌన్సిల్ మెంబర్గా కార్మిక శాఖ నందు నియమించిన తరువాత మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ లో పర్యటన భాగంగా రాజమండ్రి విచ్చేసి 80 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మరియు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129 జయంతి పురస్కరించుకుని కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ని గురువారం ఉదయం ఆయన నివాసము నందు కలిసి ఆహ్వానించడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి అదేరోజు రాత్రి సుబ్రహ్మణ్యం మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సినిమాలు ప్రదర్శించుటకు అలాగే కోటిలింగాల పేట లో గుర్రం జాషువా విగ్రహాన్ని ప్రతిష్ఠించే విధంగా ఆలోచిస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుకొండ చిరంజీవి, మొఖమాటి సత్యనారాయణ, కాశీ నవీన్ కుమార్, చాపల చినరాజు, దారా యేసురత్నం,అజ్జరపు రమేష్, బొర్ర చిన్ని,మోతా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యవంతమైన శిశువుల జననం కోసం

# గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన శిశువుల జననం కోసం గర్భిణీలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. గురువారం ఉదయం రామచంద్రపురం పట్టణం లైన్స్ క్లబ్ కళ్యాణమండపంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మొదటగా రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యూట్రిషన్ స్టాల్స్‌లో ప్రదర్శనకు ఉంచిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శిశువుల జననం కోసం గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలలో రక్తహీనతను నివారించే పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే పౌష్టికాహార మాసోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలలో రక్తహీనతను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. బాల సంజీవని స్కీం ద్వారా అనుబంధ పోషకాహారం అందిస్తున్నామని, గర్భిణీలు బాలింతలకు బాల సంజీవని పోషకాహార కిట్టును ఇవ్వడంతో పాటు, కోడిగుడ్లు పాలు బియ్యం నూనె పప్పు వంటివి ప్రతినెలా అందిస్తున్నామన్నారు. చిన్నపిల్లల్లో పోషకాహార లోపాల వల్ల అనారోగ్యాల బారిన పడకుండా బాలామృతం ఫుడ్ బ్యాగ్ తో పాటుగా కోడిగుడ్లు పాలు ప్రతినెల అందిస్తున్నామని తెలిపారు. బాలామృతంతో ఎలాంటి ఆహార పదార్థాలు తయారు చేసుకోవాలో తెలియక వృధా అవుతున్న నేపథ్యంలో బలామృతంతో వివిధ రకాల రుచికరమైన ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో అవగాహన కల్పించడానికి ఆహార పదార్థాలు తయారు చేసి ప్రదర్శనలు ఉంచామన్నారు. అనంతరం మంత్రి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సిడిపిఓ వరాహ లక్ష్మి, అంగన్వాడి యూనియన్ లీడర్ దుర్గ అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంది

**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. గురువారం 7, 8, 13, 14, 15 డివిజన్లకు సంబంధించి అంబేద్కర్ నగర్ వెలుగు పార్కు వద్ద "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీల్లో పింఛన్లు పెంపు కార్యక్రమం వెంటనే చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో పింఛన్లు దఫదఫాలుగా పెంచిందని, కూటమి ప్రభుత్వం వెంటనే పెంచి పేదలను ఆదుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు వేగంగా జరుగుతాయని వివరించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పక అమలు చేస్తుందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటివి చేశామన్నారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందన్నారు. దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ బండలు కార్యక్రమం ప్రారంభించడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మరలా ప్రగతిపథంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆయనకు అండగా ఉంటారన్నారు. రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, ఈతలపాటి కృష్ణ,ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బంగారు నాగేశ్వరరావు, మస్తాన్ చౌదరి, ఈతలపాటి రవి, ఎర్రంశెట్టి రాజ్ కుమార్, రాయి అప్పన్న, కరణం లక్ష్మి, దంగేటి అన్నవరం,గొర్రిపర్తి బాబ్జి,నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో గరికిపాటి ప్రవచనం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ ప్రవచన కారులు, మహా సహస్రావధాని, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనం ఈ నెల 28వ తేదీన అమలాపురంలో నిర్వహిస్తున్నట్లు ఆనందు ధార్మిక సంస్థల నిర్వాహకులు అయ్యల సోమయాజుల బ్రహ్మానందం తెలిపారు. అమలాపురం పట్టణంలోని లక్ష్మి జానకి రామర్స్ కళ్యాణ మంటపం నందు శనివారం సాయంత్రం 6 గంటలకు గరికిపాటి నరసింహారావు ప్రవచనం ఉంటుందని ఆయన చెప్పారు. శ్రీమద్భగీతలో అంతర్గతమైన నవమ స్కందంలోని అంబారీషోపాఖ్యానంపై గరికపాటి నరసింహారావు ప్రవచనం చెబుతారని బ్రహ్మానందం చెప్పారు. హిందూ ధార్మిక బంధువులు అందరూ ఈ ప్రవచనం కార్యక్రమంలో పాల్గొనాలని ఆనందు ధార్మిక సంస్థల నిర్వహకులు అయ్యల సోమయాజుల బ్రహ్మానందం కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే గ్రామ ప్రజలు ఆరోగ్యం

### ఎంపీపీ నౌడు వెంకటరమణ...





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంగా ఉంటేనే గ్రామంఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయవరం గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ అధ్యక్షతన స్వచ్ఛహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ నౌడు వెంకటరమణ, గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వార్డు మెంబర్ ఉండవెల్లి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్యం బాగుంటే రోగాలు రావని మీరంతా కష్టపడి పనిచేస్తే జీతంతో పాటు దాతల సహకారం కూడా వారికీ లభిస్తుందని వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు చాణిక్య నర్సింగ్ హోమ్ అధినేత డా.జి ఎస్ ఎన్ రెడ్డి 116 రూపాయల విలువ గల సబ్బులు, నూనె, సర్ఫ్ పౌడర్ గల 4 ఐటమ్ లతో కూడిన కిట్ లను 20మంది సిబ్బందికి 6 నెలలకు 120 కిట్ లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది కిట్లను దానం చేసిన డాక్టర్ జి.ఎస్.ఎన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ముందుగా ఎంపీపీ వెంకటరమణ, సర్పంచ్ రామకృష్ణ వార్డ్ మెంబర్ రాంబాబు చేతుల మీదుగా పారిశుద్ధ్య కార్మికులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మతసామరస్యానికి భంగం కలిగించేలా వ్యవహరించొద్దు

**- జగన్ డిక్లరేషన్ ఇచ్చాకే తిరుమల శ్రీవారిని దర్శించాలి**

**- జగన్‌కి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హితవు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** టిటిడి నిబంధనలకు అనుగుణంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిక్లరేషన్ ఇచ్చాకే తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. మతసామరస్యాన్ని పరిరక్షించడానికి నిబంధనలు పాటించి తీరాలని ఆయన స్పష్టం చేసారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ కూడా మత సామరస్యంలో ముందుంటోంద న్నారు. అయితే తిరుమల లడ్డూపై ఏర్పడిన వివాదం నేపథ్యంలో పులివెందుల ఎమ్మెల్యే జగన్ కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో తిరుమలకు వెళ్తున్నట్లు అర్థం అవుతోందన్నారు. అందుకే తిరుమల వెళ్తున్నట్లు జగన్ ప్రకటించగానే రగడ మొదలైందన్నారు.అయితే ఆలయ నిబంధనలు అనుసరించి.. డిక్లరేషన్ ఇచ్చి వెళ్లాలని చెప్పి ధార్మిక సంఘాలు, నేతలూ డిమాండ్ చేస్తున్నందున, దాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. నిజంగా ఒక నాయకుడిగా, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని కోరుకునే వాడవైతే జగన్ డిక్లరేషన్ ఇవ్వాలని జ్యోతుల నెహ్రూ సూచించారు. గతంలో సీఎంగా ఉన్నపుడు జగన్ నిబంధనలు పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా తిరుమల ఆలయంలోకి వెళ్లి వచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం లడ్డూ వివాదం నడుస్తున్న నేపథ్యంలో నేడు మళ్లీ అదే విధానంలో తిరుమలకు వెళ్లడం సహజంగానే వివాదానికి దారి తీస్తుందని ఆయన పేర్కొన్నారు.అలా కాకుండా.. దేవుడిని దర్శించడానికే వెళ్తుంటే మాత్రం.. నిబంధనల ప్రకారం వెళ్ళాలన్నారు. సెన్సిటివ్ విషయాలపై ఆచితూచి వ్యవహరించాలన్నారు.నిజానికి "నా పాలనలో గతంలో తప్పు జరిగింది. అక్కడ ప్రక్షాళన చేసుకుంటానని చెప్పడానికే జగన్ అక్కడికి వెళ్లాలని భావిస్తున్నట్లు నేను అనుకుంటున్నాను.అలా కాకుండా వెళితే మాత్రం..రాష్ట్రంలో మతాలమధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నించినట్టే కాగలదు' అని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. 'తరతరాలుగా వస్తున్న నిబంధనలు, ఆచారాల ప్రకారం.. ఇతర మతస్తులు ఎవరైనా తిరుమల వెంకన్న దర్శనం చేసుకోవాలంటే.. నేను వెంకటేశ్వర స్వామివారిని విశ్వసిస్తున్నానని డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లాలి. కానీ జగన్ సాయం గా అలా చెయ్యలేదు. అందుకే ఇప్పుడు ఇన్ని అనర్థాలు.. నిజంగా దర్శనానికి వెళ్లానుకుంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే" అని ఒక ప్రశ్నకు సమాధానంగా ఎమ్మెల్యే నెహ్రూ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా మీడియా ప్రశ్నలకు ఎమ్మెల్యే నెహ్రూ స్పందిస్తూ, సిట్ పై నమ్మకం లేదు సిబిఐ విచారణ జరపాలని జగన్ అనడం తగదన్నారు. గతంలో జగన్ వేసిన సిట్ లన్నీ ఇలాగే తప్పు చెప్పాయా అని ఆయన ప్రశ్నించారు. గతంలో తప్పు జరిగిందని నమ్మడం వల్ల పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారని, అలాగే నాకు నమ్మకం ఉంది కాబట్టి నేనూ చేసానని ఆయన స్పష్టం చేసారు. హిందూ మతస్తులు ఏ మతాన్నీ ద్వేషించరని, సర్వమతాలనూ గౌరవిస్తారని, అందుకే ఇన్నాళ్లూ హిందూ ధర్మం నిలబడిందని ఆయన చెప్పారు . నాణ్యత అనేది ల్యాబ్ లనుండే తేల్చాల్సిన అవసరం లేదని, నిజానికి లడ్డూ నాణ్యత ఎలా దిగజారిందో జనం నోళ్ళలో ఇప్పటికే వినిపిస్తోందని ఆయన అన్నారు. మాజీ ఎంపీ భరత్ వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, "ఆయన కూడా అదే తిని ఉంటాడు. గత లడ్డూకు..ఈ లడ్డూకు చాలా వ్యత్యాసం వచ్చింది. పబ్లిక్ నుండి స్పష్టత వచ్చింది. ఒక ల్యాబ్ నుండి పరీక్షించి స్పష్టత తీసుకున్నాం. తిరుపతి లడ్డూ బూజు పట్టేసింది' అని ఎమ్మెల్యే నెహ్రూ వ్యాఖ్యానించారు. అనాదిగా 70 శాతం నెయ్యి నంది కంపెనీనుండి వచ్చేదని ఆయన చెబుతూ, దానిని పక్కనపెట్టి వేరే కంపెనీలను ఎందుకు మార్చాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్‌పై ప్రకాష్‌రాజ్ కామెంట్స్ పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. 100 రోజుల్లో కాగా 100 రోజుల్లో ప్రజలకు తమ ప్రభుత్వం పరిపూర్ణమైన నమ్మకాన్ని ఛ్చిందని ఎమ్మెల్యే నెహ్రూ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు చేసి.. ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించామని,పెన్షన్లు ఒకేసారి పెంచి 4 వేలు చొప్పున అందించామని చెప్పారు. జగన్ కి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పడితే, తమ ప్రభుత్వం వెంటనే చేసిందని ఆయన అన్నారు.పైగా మూడు నెలలు బకాయి మూడు వేలు కల్పి ఇచ్చామని ఆయన గుర్తు చేసారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కూటమి ప్రభుత్వం నడిపిస్తోందన్నారు.ఈ పాత్రికేయుల సమావేశంలో మారిశెట్టి భద్రం, భరత్ కుమార్, కన్నబాబు ధార ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ కింద రహదారుల, డ్రైనేజీ నిర్మాణ పనులు

# పరిపాలన ఆమోదం ఉత్తర్వులు జారీ చెయ్యాలి

**- మినీ గోకులం చెంది జిల్లాకి కేటాయించిన 675 లక్ష్యాలు మేరకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చెయ్యాలి**

**- డిసెంబర్ నాటికి లక్ష్యాలను సాధించడంలో ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి**

**- కలెక్టరు పి.ప్రశాంతి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ పనులతో సమాంతరంగా డ్రెయినేజీ పనులు చేపట్టి డిసెంబర్ చివరి నాటికి పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, పశుసంవర్ధక శాఖ అధికారులతో ఇంజనీరింగ్ పనుల పురోగతిపై కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 రోజుల అభివృద్ధి ప్రణాళిక ప్రకారం శాఖల వారీగా లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల పనితీరుతో పాటుగా రానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు సిద్ధంగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి నియోజకవర్గ పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం వాటికి అనుబంధంగా డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టాల్సి ఉందని ఆ మేరకు గుర్తించిన పనులకు సంబంధించి సోమవారం నాటికి పరిపాలన పరమైన ఆమోద పుత్రులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత పనుల నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆమేరకు డిమాండ్ కు అనుసరించి ఇండెంట్ పంపాలని కలెక్టర్ తెలిపారు. పరిపాలన ఆమోదం, తదితర ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ ఆఫీసు ద్వారా నిర్వహించాలని ఉంటుందన్నారు. ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులతో గుర్తించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలుగా అనుగుణంగా సిద్ధం చేయాల్సి ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు చేపట్టే రహదారి నిర్మాణ పనులలో భాగంగా డబ్ల్యూ బి ఎం (వాటర్ బౌండ్ మకాడమ్) రహదారులు, బిటి రోడ్లు పనులను చేపట్టడం పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణంగా చేపట్టే సిసి రోడ్లు నిర్మాణంతో అనుబంధంగా డ్రైనేజీ పనులను చేపట్టాలన్నారు. సమాంతరంగా పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. శ్రీరాములు నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ఈ - ఎండి ఆలీ ముల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి. గిరి, జిల్లా పశు సంవర్ధక అధికారి టి.శ్రీనివాస్‌రావు, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.


### ఈ గుడికి దారి మార్గం

# ఏర్పాటు చెయ్యండి



**రామచంద్రపురం మండ లం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎరుపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి సమేత నిల కంఠేశ్వర స్వామి వారి దేవస్థానం 1996లో స్థాపించి నటువంటి దేవస్థానం అయినప్పటికీ, భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో, నమ్మకంతో పూజిస్తూ వస్తున్నారు. అయితే అటువంటి దేవస్థానం వద్దకు వెళ్లే దారి మార్గం చాలా ఇబ్బందికరంగా మారడం వల్ల స్వామివారిని దర్శించుకునే భక్తులు చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని రామచంద్రపురం భారత చైతన్య యువజన పార్టీ ఇంచార్జ్ బర్ల శ్రీనివాస్ అన్నారు. ఇందులో ఎటువంటి రాజకీయాలకు తవులేకుండా హిందువుల యొక్క భక్తిని దృష్టిలో ఉంచుకుని శివాలయం దారి మార్గంను ఒక్కసారి పరిశీలించి,రావహదారి విషయంలో హిందువుల యొక్క మనోభావాలను అర్థం చేసుకొని, ప్రభుత్వం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ అన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, వన్నెచింతలపూడి గ్రామంలో, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.. ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ కార్యక్రమంలో ప్రజలకు వివరించారు. కూటమి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అపవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డు

**బెండమూరులంకాలో శ్రీవారి లడ్డుపై ఆందోళన..**




**అల్లవరరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం బెండమూర్లంక గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఎన్ డి ఏ కూటమి నా యకులు తిరుమల లడ్డు కల్తీపై ఆందోళన చేసారు. గురువారం స్వామి వారి ఆలయం నుండి ర్యాలీగా కొమరగిరి పట్నం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తిరుమల తిరుపతి లడ్డు విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన కల్తీ విషయంలో ఉన్న అధికారుల, నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని, ఆలయ పవిత్రతను కాపాడుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిడుగు భాస్కరరావు, గుర్రం కృష్ణ, యాళ్ల ఈశ్వరరావు, యాళ్ల వెంకటా నందం, గుర్రంపెదకాపు, గుర్లింక కృష్ణ, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

### రాయవరం హైస్కూల్‌లో
## ఆటల పోటీల సెలక్షన్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం నందు ఎస్ జి ఎఫ్ అండర్ 14 అండ్ 17 బాలికల విభాగంలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీమతి విప్పర్తి శాంతి సునీత హాజరైనారు.ఈ ఆటల పోటీలు మండపేట నియోజకవర్గ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సిద్ధాంతం వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు హాజరైనారు. ఈ క్రీడల్ని మండలంలో నియోజకవర్గ పిడి అండ్ పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణారావు, సెక్రటరీ వేణు,ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.కబడ్డీ, కోకో,షటిల్,చెస్,యోగ విభాగాల్లో సెలక్షన్స్ జరిగాయి.

### డ్రగ్స్ కేసులో
## టాలీవుడ్ హీరో అభిషేక్ అరెస్ట్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** వరస వివాదాలతో తెలుగు ఇండస్ట్రీ వార్తల్లో నిలుస్తుంది,డ్రగ్స్, అమ్మాయిలపై అత్యాచార ఘటనలతో ఇండస్ట్రీ మొత్తం వివాదాల్లో నిలుస్తుంది. ఈ నేపద్యంలోనే టాలీ వుడ్ ప్రముఖ నటుడు డ్రగ్స్ కేసులో ఈరోజు అభిషేక్ అరెస్ట్ అయ్యారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు అభిషేక్ ను గోవాలో అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఆర్.నగర్, జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిల్లో డ్రగ్స్ కేసుల్లో అభిషేక్ నిందితుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఈ కేసులపై దర్యాప్తు జరగుతుండగా.. బెయిల్‌పై బయట ఉన్నారు. కానీ, కోర్టుకు హాజరు కావడం లేదు. హైద్రాబాద్ నుంచి గోవా వెళ్లి అక్కడే ఓ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. కోర్టుకు హాజరుకాకపోవడంతో న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ వారంట్‌తో తెలంగాణ న్యాబ్ పోలీసులు గోవాలో అభిషేక్‌ను ఈరోజు అదుపులోకి తీసుకున్నారు.

### ఆంధ్రప్రదేశ్ యేసునకే
## ప్రార్థనా ఉద్యమం ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఏర్పాటు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలో పరిజల్లి పేటలో బిలీవర్స్ చర్చి నందు ఆంధ్ర ప్రదేశ్ యేసునకే ఫౌండర్ మరియు చైర్మన్ రెవరెండ్ డాక్టర్ విజయ సారథి ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా చైర్మన్‌గా రెవరెండ్ ఫాదర్ కలపాల రాజుని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా జనరల్ సెక్రెటరీగా రెవరెండ్ జోనా తాన్ని అలాగే జిల్లా జాయింట్ సెక్రటరీగా రెవరెండ్ డాక్టర్ కొడమంచిలి ప్రకాష్ బాబు ఎంపికయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ యేసునకే పార్థనా ఉద్యమం బిషప్ అడపా విజయ్ కుమార్, ఫాదర్ కొల్లి విజయ్‌కుమార్, రెవరెండ్ డాక్టర్ జుత్తుక వర ప్రసాద్, రెవరెండ్ కొండేటి మహేష్ మరికొందరి సమక్షంలో నియోజకవర్గాల అధ్యక్షులుగా అనపర్తి నియోజకవర్గం నుండి పి.అబ్రహం,రాజానగరం నియోజకవర్గం నుండి పైడిమళ్ళు ఎజ్రా శాస్త్రి, రాజమహేంద్రవరం అర్బన్ నుండి సువర్ణ రాజు, రాజమహేంద్రవరం రూరల్ నుండి జి సుధాకర్ మరియు సత్తి రాజు, కొవ్వూరు నియోజకవర్గం నుండి ఎస్ శ్రావణ్, గోపాలపురం నియోజకవర్గం నుండి సిర్రా జోసెఫ్ రాజు, పోలవరం నియోజకవర్గం నుండి సిర్రా వరప్రసాద్‌ల కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలు పొందిన దైవజనులందరికీ ప్రభువు బల్ల ఆరాధన ఇవ్వడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ యేసునకే చైర్మన్ విజయ సారథి తెలిపారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ ఈ విధంగా నూతన కమిటీలను వేయడం జరుగుతుందని విజయసారథి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ యేసునకే ప్రార్థనా ఉద్యమం కార్యక్రమం ఆరాధన ప్రతి నెలా నాలుగవ గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రజలు, నాయకులు, అధికారుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు నిర్వహించబడతాయని ఆయన అన్నారు.

### కొల్లి రత్నాలరావు డి.ఈ.ఎలక్ట్రికల్‌కు
## స్వాగతం పలికిన రామచంద్రపురం డివిజన్ ఉద్యోగులు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముని కూడలి ముద్దుబిడ్డ అయిన కొల్లి రత్నాలరావు ఏపీ ఈపిడిసిఎల్ ఉన్నతాధి కారిగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా వేంచేస్తున్న నేపథ్యంలో ఆ డివిజన్లో ఉన్న సంబంధిత యంత్రాంగం ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. సహాయగుణం శాంత స్వభావం మంచితనానికి మారుపేరైన రత్నాలరావు తో కలిసి విధులు నిర్వ హించడం ఆనందదాయకమని సహచరులు, ఉద్యోగులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలో డి ఫోర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరుగాను, ముమ్మిడివరం అసిస్టెంట్ డివిజన్ ఇంజనీరుగాను, రాజమహేంద్రవరం డి2 సెక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరుగాను, డీసీ సెక్షన్ ఇంజనీర్ గాను, మొన్నటి వరకు కాకినాడ జిల్లా జగ్గంపేట డివిజనల్ ఇంజనీర్ గాను ఉత్తమ సేవలందించారని ఇప్పుడు రామచంద్రపురం డివిజన్ కి రావడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు.

## సీఐ కన్నపరాజును మర్యాదపూర్వకంగా కలిసిన మువ్వ

**- సీఐ కన్నపరాజును సన్మానించిన తెలుగు తమ్ముళ్లు**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల నూతనంగా భాద్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంకన్నపరాజును తెదేపా సీనియర్ నాయకులు, అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ.శ్రీనివాస్ నేతృత్వంలో గురువారం తెదేపా శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు ఎస్సై పార్థసారథిని కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గొడేటి రవి కుమార్, టీడీపీ నాయకులు పసుపులేటి రాంబాబు, ఊకె ముత్తయ్య, పెద్దినేని వెంకటేశ్వర్లు, బండారి భద్రరావు, సత్యనారాయణ, రమేష్, మువ్వా రాము, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునరావు మరణం టిడిపి పార్టీకి తీరని లోటు

**- అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్త పేరం మల్లికార్జునరావు అకాల మరణం చెందటం టిడిపి పార్టీకి తీరని లోటని అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీను పేర్కొన్నారు. పురుషోత్తపట్నం గ్రామంలో మల్లికార్జునరావు పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా నిరంతరం టిడిపి పార్టీ శ్రేయస్సు కోసం పార్టీని బలోపేతం చేయడానికి, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అలుపెరుగని పోరాటం చేసిన పోరాటయోధుడు పేరం మల్లికార్జున రావు అని ఆయన కొనియాడారు. ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ ఏజెంట్ గా 40 సంవత్సరాలు పురుషోత్తపట్నంలో సేవలందించిన వ్యక్తి పేరం మల్లికార్జునరావు అని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జిగిరి రవితేజ, తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్ (కొండ), మువ్వా రాము, అనుగోజు మురళి, పెద్దినేని వెంకటేశ్వర్లు, పసుపులేటి రాంబాబు, తదితరులు ఉన్నారు.

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్..
## చెలరేగిన మంటలు

**అదుపు చేసిన ఆక్వా రైతులు**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామం బీచ్ రోడ్డులో గురువారం షార్ట్ సర్క్యూట్ వలన మంటలు చెలరేగాయి. పైన కరెంటు పోలికి ట్రాన్స్ఫర్ ఉండగా కిందనుండి వెళ్ళిన కరెంటు కేబుల్ వైర్లు వలన షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వచ్చాయి. పక్కన చుట్టు చెట్లు ఉండటం వలన అధికంగా మంటలు వ్యాప్తి చెందాయని,కరెంటు ఆఫ్ చేసి బకిట్లతో నీళ్ల వేసి అర్పేశామని, ఇటువంటి ప్రాణాపాయం జరగలేదని రైతులు అన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న లైన్‌మెన్ ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రావులపాలెం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించిన జోనల్ మేనేజర్




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో డాక్టర్ బలరామిరెడ్డి గారి రోడ్ లో మల్లిడి కనికిరెడ్డి కాంప్లెక్స్ నందు నూతనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రావులపాలెం శాఖ కార్యకలాపాలను అత్యధిక సౌకర్యాలతో నూతన ప్రాంగణంలో ఈరోజు జోనల్ మేనేజర్ శ్రీమతి శాలిని మీనన్ ప్రారంభించారు విశిష్టమైన బ్యాంకింగ్ సేవలు ఉన్నతమైన ప్రాంగణం ద్వారా అందించేందుకుగాను రావులపాలెం శాఖను నూతన ప్రాంగణమునకు ఆధునికరించామని తద్వారా ఖాతాదారులు వస్తు కనక విద్య జీవన గృహ మరియు వ్యవసాయ పరిశ్రమలకు సంబంధించిన రుణ సదుపాయంలో సులభతరంగా త్వరితగతిని పొందవచ్చు అని ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ చెప్పారు ప్రస్తుతం ఈ శాఖ ద్వారా 226 కోట్ల వ్యాపారం జరుగుతోందని త్వరలో దీన్ని మరింత వృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు రీజనల్ మేనేజర్ ఏ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ సేవను వినియోగించు కోవాలని కోరారు అయితే డిజిటల్ మాధ్యమంలో వినియోగం సమయములో ఖాతాదాలు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఖాతాదారులు డిప్యూటీ రీజినల్ హెడ్స్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన ఏపీ టిడ్కో చైర్మన్



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణని కలిసిన ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్. విజయవాడలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ. నెల్లూరు జిల్లాకు చెందిన వేములపాటి అజయ్ కుమార్ ను రెండు రోజుల క్రితం టిడ్కో చైర్మన్‌గా నియమించిన ప్రభుత్వం. టిడ్కో ద్వారా చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల కల్పనపై ఇరువురి మధ్య చర్చ.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆదర్శంగా అభివృద్ధి

**- శంఖవరం మండలానికి రూ. 2.7 కోట్ల సీసీ రోడ్లు**
**- మండపం "ఇది మంచి ప్రభుత్వం"లో ఎమ్మెల్యే**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు ఆదర్శంగా ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపం కూడలి నూకాలమ్మ వేడుకల దిబ్బ వద్ద గురువారం మధ్యాహ్నం 12.15 గంటలకు ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక బహిరంగ సభను నిర్వహించారు. గ్రామ సచివాలయం నుంచి ఊర్లోని సభా వేదిక వద్ద వరకూ ఎమ్మెల్యేపై పూల వర్షం కురిస్తూ ఘనస్వాగతం పలుకగా సభకు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. వేదిక బయట వర్షం కురుస్తూ ఉండగా వేదిక లోపల వర్షపు జల్లులు పడుతూ ఉన్నప్పటికీ కూడా ఎంతో ఓపిగ్గా, శ్రద్ధతో పాల్గొన్న సభికులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని ఐదేళ్లలో ఎటువంటి పాలన జరిగిందీ, జగనన్న కాలనీల నిర్మాణం, స్థలాలు కేటాయింపు, పట్టాల పంపిణీ విషయంలో ఎటువంటి అన్యాయం, అవినీతి జరిగిందో మనం అందరం ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. అలానే ఎన్.డి.ఏ. ఆధ్వర్యంలోని 100 రోజుల్లో ఎటువంటి మేలైన పాలన జరిగిందో మీరందరూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం





అర్హులైన లబ్ధిదారులకు ఒక్కో కుటుంబానికి మూడు సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తుంది. అక్క, చెల్లెమ్మలు, మహిళలు అందరూ ఎదురు చూస్తున్న ఉచిత గ్యాస్ బండ్ల పంపిణీ పథకాన్ని దీపావళి పండుగ నుంచి అమలు చేస్తాం. నియోజకవర్గంలో అర్హులు ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా నేను ప్రత్యేక శ్రద్ధతో చూస్తాను. నియోజకవర్గంలో ప్రధానంగా రహదారుల సమస్య ఉంది. అందుకే ముఖ్యమంత్రితో మాట్లాడి నియోజకవర్గం వ్యాప్తంగా కాంక్రీటు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ. 10,00,00,000 లను మంజూరు చేయించాను అన్నారు. అందులో భాగంగానే మన శంఖవరం మండలానికి రూ. 2.07 కోట్లను కేటాయించా నన్నారు. ఇందులో కత్తిపూడికి రూ. 25,000,00, శంఖవరంనకు రూ. 20,00,000, మండపంనకు రూ. 18,000,00 ల చొప్పున తొలి విడత నిధులుగా మంజూరు చేసానని చెప్పారు. కాంక్రీటు సిమెంట్ డ్రైయిన్లు మొదలుకొని మండపంలోని ప్రతీ సమస్యను ప్రత్యేకంగా తీసుకుని పరిష్కరిస్తాను. ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొకటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్దాం. 2024 ఎన్నికల్లో ఏవైతే హామీలు ఇచ్చామో వాటిని అన్నింటినీ త్వరలోనే నెరవేరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాసంపల్లి - గొంధి కొత్తపల్లి రోడ్డుకు నిధులను మంజూరు చేయించానని, త్వరలోనే దాన్ని కూడా నిర్మిస్తామన్నారు. నాభర్త, మీ రాజన్న మరణం తర్వాత మీరంతా నా వెన్నంటి ఉండి, నన్ను నడిపించి, నాకు విజయాన్ని చెకూర్చి, నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తూ ఉన్నందుకు మీ అందరికీ పాదాభివందనాలు చెబుతున్నానని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వినమ్రంగా ప్రకటించారు.

**ప్రాణాలు ఒడ్డైనా కార్యకర్తలను కాపాడు కుంటాం ...**

మండపం తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ సమస్యలు, ఇబ్బందులు వచ్చినా సరే ఎమ్మెల్యే నాయకత్వంలో మా ప్రాణాలను ఫణంగా పెట్టైనా సరే మండపం కార్యకర్తలను కాపాడు కుంటామని పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్ పేర్కొన్నారు. ఇంత కాలం అరిగిపోయి, చిరిగిపోయి, విసిగి వేసారిపోయి, రాజకీయంగా ఓటమిని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో మూడు దశాబ్దాల కాలం తర్వాత అదృష్ట వశాత్తూ 38,000 ఓట్ల ఆధిక్యంతో సత్యప్రభ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ విజయాన్ని మండపం పార్టీ నేత పోలం చిన్నా నాయకత్వంలో మంచి కార్యక్రమాలకు ఉపయోగిద్దామని సురేష్ ఉత్తేజ పూరితంగా సభికుల కరతాళ ధ్వనుల మధ్య పర్వత సురేష్ ప్రకటించారు. పార్టీల అణచివేతల గురించి, వాటిని అధిగమించడం గురించి ఒకరిద్దరు ఒకింత ఆవేశ పూరితంగా ప్రసంగించగా, మధ్యలో మైకు అందుకున్న ఎమ్మెల్యే గతంలో జరిగింది మరచి పోదాం. పోలం చిన్నా చెప్పినట్టు ఇక గ్రామం అభివృద్ధికి నిస్వార్థంగా అందరం కలిసి కట్టుగా కృషి చేద్దాం. గతంలో జరిగిన అరాచకం ఇకపై జరగదని మీరు అందరూ నిరూపించుకుంటారని ఆశిస్తున్నాను అని అంటూ గ్రామంలో శాంతి, సామరస్యాల ఆవశ్యకత గురించి ఎమ్మెల్యే సత్యప్రభ చెప్పకనే చెప్పారు. అనంతరం మంచి ప్రభుత్వం కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. గ్రామంలోని కొన్ని గహాలకు కరపత్రాలను ఎమ్మెల్యే సత్యప్రభ అతికించారు. ఇది ప్రభుత్వ అధికారిక కార్యక్రమం అయినప్పటికీ దీనికి పార్టీ పరిశీలకుడుగా దాసరి వీర వెంకట సత్యనారాయణ ప్రత్యేకంగా హాజరు అయ్యారు.

శుక్రవారం/27/ సెప్టెంబర్/2024
www.viswamvoice.com
విశ్వం వాయిస్



## మొదటి విడతలో విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ పూర్తి చేయాలి

అధికారులకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ హరికిరణ్ ఆదేశాలు





**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో 19 లక్షల మంది ఎస్టీ జనాభా ఉండగా, 9 లక్షల మంది ఎస్టీ జనాభాకు సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ పూర్తయ్యిందనీ, ఇంకా 10 లక్షల మందికి స్క్రీనింగ్ పూర్తి చేయాల్సి ఉందని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ నేడొక ప్రకటన లో తెలిపారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా అడ్మిషన్ పొందిన దాదాపు 13 వేల మంది విద్యార్థులకు మొదటి విడతలో సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ పూర్తి చేయాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. వివిధ శాఖల సమన్వయంతో జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలనా మిషన్ అమలుపై చర్చించేందుకు వైద్యఆరోగ్య శాఖ ఇటీవల జాతీయ ఆరోగ్య మిషన్ మరియు గిరిజన సంక్షేమం, పాఠశాల విద్య, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించింది. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు కూడా జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలనా మిషన్ అమలు పరిధిలోకొస్తాయని ఈ సందర్భంగా కమీషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మరియు 9 జిల్లాల్లోని జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలో స్క్రీనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. 21 సంవత్సరాల(పెళ్లి వయస్సుకు ముందు) కంటే తక్కువ వయస్సున్న వ్యక్తుల స్క్రీనింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వివాహానంతర సమస్యల్ని నివారించడానికి క్షేత్ర స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం ద్వారా అర్హతగల ఎస్టీ జంటలు, ఎస్టి గర్భిణిలందరికీ మొదటి త్రైమాసికంలో స్క్రీనింగ్ నిర్వహిస్తామన్నారు. సికిల్ సెల్ వ్యాధికి పిఓసి కిట్ల ఏర్పాటు కోసం 50 శాతం గిరిజన జనాభా కంటే ఎక్కువ ఉన్న మైదాన ప్రాంతాల్లో (ఐటిడిఎ ప్రాంతాలు మినహా) పాఠశాలలు, కాలనీల వారీగా జనాభా జాబితా ఎన్ హెచ్ ఎం పీఓ వద్ద ఉంటుందన్నారు. జిల్లాలకు ఇప్పటికే పంపించిన కార్డులకు సంబంధించి సికిల్ సెల్ యాప్‌లో కార్డుల పంపిణీ అప్‌డేట్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన మారాసు గంగాధర్

- శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఒక్కరోజు దీక్ష
- హాజరైన జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానంపై వస్తున్న టువంటి వార్తల్లో భాగంగా శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ జరిగిందని జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేపడుతున్నారు. దానికి మద్దతుగా మండల పరిధిలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో వెంకటరెడ్డిపేట గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని శుద్ధి చేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఒక్కరోజు ప్రాయశ్చిత్త దీక్షలో కూర్చున్నారు. ఈ క్రమంలో జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ మాట్లాడుతూ ఇటువంటి అపచారాన్ని హిందూ సమాజం మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తుందని, సనాతన ధర్మాన్ని పరిరక్షించాలంటే హిందువులందరూ తీవ్రంగా పరిగణించాలని అలాగే అన్య మతస్తులను కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయంలో ఉంచ కూడదని తెలియజేశారు. అనంతరం సమరసత సేవ ఆధ్యాత్మిక ప్రసంగీకులు సేలం పుల్లారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్, ఉపాధ్యక్షులు గోవిందు, వెంకటేష్, కార్యదర్శులు జలగం శ్రీను, గోడేటి నాగరాజు, గొల్లపల్లి పృధ్వి, సత్యనారాయణమ్మ, గంజి వెంకటేశ్వరరావు, బిజెపి నుంచి నోముల రామారావు, పాయ వెంకయ్య, నలజాల శ్యామ్, చింత దుర్గారావు, సీతాపురం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అర్చకులు ఏసుపాక వెంకటేశ్వర్లు, ఎర్ర నరసింహారావు, మాదిరెడ్డి మధుగణేష్, మాడుగుల కాసులు, గాడిద చిన్న నాగమ్మ, గాడిద పకీరమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** కొనకళ్ళ నారాయణరావు పార్లమెంటు సభ్యులుగా రెండు పర్యాయాలు పని చేసి రాష్ట్రానికి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం కొనకళ్ళ నారాయణరావును ఆర్టీసీ చైర్మన్గా నియమించిన నేపథ్యంలో గురువారం ఉదయం మంత్రి నగరంలోని కొనకళ్ళ నారాయణరావు స్వగృహానికి వెళ్లి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కొనకళ్ళ నారాయణరావును ఆర్టీసీ చైర్మన్గా ప్రభుత్వం నియమించడం పట్ల హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన న్నారు. నారాయణ రావు నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులుగా పని చేశారని ఆర్టీసీ గురించి వారికి అన్ని విధాల పూర్తిగా అవగాహన ఉందని, నష్టాల్లో ఉన్న ఆర్టీసీని వారు లాభాల బాటలో నడిపిస్తారనే పూర్తి నమ్మకం ఉందన్నారు. గ్రామపంచాయతీలలో రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 6000 కోట్ల రూపాయల విడుదలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేశారన్నారు. ఎంతో పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల లడ్డు తయారీకి వాడే నెయ్యిలో కల్తీ చేశారని, దీనిపై విచారణ జరుగుతోందని బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల భారీ వర్షాలు బుడమేరు వరదల కారణంగా అతలాకుతలమైన విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 11 రోజులపాటు ప్రజలకు అండగా నిలిచి సాధారణ స్థితికి వచ్చేంత వరకు అక్కడే ఉన్నారన్నారు. నీటి వనరులను ఎవరు కూడా ఆక్రమించి ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. మచిలీపట్నంలోని 26 ఎకరాల మడుగు పోరంబోకు, స్మశాన భూములు, నీటి సంబంధమైన ప్రాంతాలను కబ్జా చేసి ఇల్లు కట్టుకోవద్దని పట్టాలు రావని తాము ఇదివరకే చెప్పామన్నారు. అయినప్పటికీ కొందరు గత ప్రభుత్వ హయాంలో అక్కడ ఇల్లు నిర్మించుకున్నారన్నారు. అక్కడి వారందరికీ ఎన్నికల్లో చెప్పిన విధంగా ఇంటి నివేశన స్థలాలు కేటాయించి నాలుగు లక్షల రూపాయలతో ఇల్లు కట్టుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్, డిపోలో నీరు నిలబడకుండా తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిన గురుతర బాధ్యత తనపై ఉందన్నారు మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు నారాయణ రావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరాముని జీవితం ఆదర్శంగా యువతరం ముందుకు సాగాలి

- శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారి పిలుపు
- సాధారణ మానవునిగా ఆదర్శాలతో జీవించిన ధర్మ స్వరూపమే శ్రీరాముడు
- రామాయణం ఆదికావ్యమే కాదు, వ్యక్తిత్వ వికాస గ్రంథం కూడా
- శ్రీ వాల్మీకి రామాయణ పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించిన శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు
- తెలుగు నాట పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందన



**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీరామచంద్రుని పూజించటమంటే, ఆయన ఆదర్శాలను పాటించటమే అని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు దిశానిర్దేశం చేశారు. భారతదేశ యువత శ్రీరాముని జీవితమే ఆదర్శంగా ముందుకు సాగి, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. విజయనగరం దగ్గరలో ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించారు. రామాయణంలోని మానవీయ విలువలను భావితరాలకు అందించే సంకల్పంతో కృషి చేసిన శ్రీ నారాయణం నరసింహ మూర్తి గారి సంకల్పానికి ప్రతిరూపంగా ఈ కేంద్రం ఏర్పాటు చేసిన వారి కుమారులను ప్రత్యేకంగా అభినందించారు. వారికి సహకారం అందిస్తున్న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి వారికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా రామాయణ మహాసదస్సును నిర్వహించటం ముదావహమన్న ఆయన, ఇక్కడ ఏర్పాటు చేసిన రామాయణ ఘట్టాలను యువతరం సందర్శించి, రామాయణం నుంచి స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. ఓ సాధారణ మానవుడిగా ఆదర్శాలతో జీవించిన ధర్మ స్వరూపమే శ్రీరాముడు అన్న శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, శ్రీమద్రామాయణం ఆదికావ్యమే కాక, భారతీయుల్ని ఓ సానుకూల మార్గంలో ముందు నడిపే వ్యక్తిత్వ వికాస గ్రంథం అని తెలిపారు. ప్రతి మానవుడు నేర్చుకోవలసిన అనేక సానుకూల అంశాలు శ్రీరాముని జీవితంలో కనిపిస్తాయన్న ఆయన, మానవ జీవితంలో ప్రతి బంధానికి, బంధుత్వానికి రాముడే ఆదర్శంగా కనిపిస్తాడని పేర్కొన్నారు. రాముని ధర్మ మార్గం కారణంగా యుగయుగాల తర్వాత కూడా ఆయన జ్ఞాపకాలు ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాయన్న ఆయన, గుణవంతుడు... అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుకోగలిగిన వాడు అనే 16 గుణాలు రాముణ్ని ఉన్నతంగా నిలిపాయని పేర్కొన్నారు. ఆయన ఒక వ్యక్తిగా, రాజుగా, తనయుడిగా, అన్నగా, భర్తగా... ఇలా ఎక్కడా కూడా ధర్మం తప్పకుండా మనిషి ఎలా జీవించాలో చూపిన వాడు శ్రీరామచంద్రుడు అని పేర్కొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం

- దీన్ని అరికట్టేందుకు ఎన్జీవోలు, సామాజిక సంస్థలు భాగస్వాములవ్వాలి
- హోం మంత్రి వంగలపూడి అనిత, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ఈ సంప్రదింపులు మా సంకల్పానికి బలం చేకూర్చాయని, ఈ వ్యూహాలను అమలు చేసేందుకు కట్టుబ డి ఉన్నామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మానవ అక్రమ రవాణా కేవలం మానవ హక్కుల ఉల్లంఘన కాదు, ఇది జీవితాలను మరియు సమాజాలను నాశనం చేసే నేరం అని అన్నారు. గురువారం నోవా టెల్ హోటల్‌లో నిర్వహించిన నేషనల్ కన్సల్టేషన్ ఆన్ కౌంటరింగ్ సైబర్ – ఎనేబుల్డ్ ట్రాఫింకింగ్ పై ఏర్పాటు చేసిన వర్క్ షాపులో ఆమె మాట్లాడుతూ నా సహచర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర డీజీపీ సీహెచ్. ద్వారకా తిరుమల రావు, ఐటీ సెక్రటరీ సౌరభ్ గౌర్, ఐఏఎస్, 27 రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూట ర్లు, జ్యుడీషియల్ అకాడమీ డెరెక్టర్లు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు, ఎన్జీవో ప్రతినిధు లకు స్వాగతం పలుకుతున్నానన్నారు. పద్మశ్రీ సునీత కృష్ణన్ గారితో ఈ ప్లాట్‌ఫారమ్‌ను పంచుకోవడం నాకు గర్వంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేసే ఆధునిక బానిసత్వం అయిన మానవ అక్రమ రవాణా లాంటి క్లిష్టమైన సమస్యను వెలుగులోకి తీసుకువచ్చినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సైబర్ హ్యూమన్ ట్రాఫికింగ్‌ను అరికట్టేందుకు ఎన్జీవోలు, సామాజిక సంస్థలు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి సైబర్ నేరాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ, ట్రాఫికర్లు ఉపయోగించే పద్ధతులు కూడా అంతుచిక్కకుండా ఉంటున్నాయన్నారు. దేశవ్యాప్తంగా నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విడుదల చేసిన డేటా ప్రకారం, 2021 నుండి పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి నేరాలలో 32 శాతం పెరుగుదలను ప్రతిబింబిస్తున్నాయన్నారు. ప్రజ్వల సంస్థ తయారు చేసిన సైబర్–ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్‌పై నేషనల్ యాక్షన్ రీసెర్చ్ రిపోర్ట్‌ను మంత్రులు డీజీపీతో కలిసి విడుదల చేశారు.. తొలుత మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి కలిసి రెండు రోజుల నిర్వహించే ఈ సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కమ్యూనిటీ సమూహాలు మరియు స్వచ్ఛంద సేవకులు బాధితులకు సహాయం చేయడానికి, వారి హక్కుల కోసం వాదించడానికి మరియు దోపిడీని నిరోధించడానికి ముందు వరుసలో పనిచేస్తున్నారన్నారు. ట్రాఫికర్లు లొసుగులను ఉపయోగించుకుంటారు మరియు ట్రాఫికర్లు దోపిడీ చేసే డిజిటల్ ఆవిష్కరణలకు అనుగుణంగా చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. భారతదేశం లో, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, సుప్రీం కోర్ట్ యొక్క వివిధ మార్గదర్శకాలు సైబర్ మానిటరింగ్ సెల్‌లను ఏర్పాటు చేయడా నికి చట్ట అమలును ఎనేబుల్ చేసినప్ప టికీ, ఇంకా చాలా చేయవలసిన అవస రం ఉందన్నారు. ముఖ్యంగా సైబర్ పర్యవేక్షణ మరియు పరిశోధనల కోసం చట్టబద్ధమైన నిబంధనలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ కనిపిస్తున్న సమిష్టి కృషి, పెరుగుతున్న నేరాన్ని పరిష్కరించడానికి మాకు ఒక మార్గాన్ని అందించిందన్నారు. మన సమాజంలో టాఫికింగ్ బాధితులను రక్షించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడిందన్నారు. సైబర్ నేరాలను నియంత్రించడానికి అన్ని స్థాయిల్లోనూ వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సదస్సులో యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్, ఐటి సెక్రటరీ సౌరవ్ గౌర్ ఐ.ఏ.ఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ ఏ. సూర్య కుమారి మరియు 27 రాష్ట్రాలు నుండి వచ్చిన సీనియర్ పోలీస్ ఆఫీసర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, డైరెక్టర్స్ ఆఫ్ జ్యుడీషియల్ అకాడమీస్, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ అధికారులు మరియు పౌర సమాజ సంస్థల ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి ఊతమిచ్చేలా బ్యాంకర్లు కృషి చేయాలి

- వ్యవసాయ రుణాలు, సంక్షేమ పథకాల అమలు,రుణ లక్ష్యాలపై సమీక్ష
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.18, 256 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల
- జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటి సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో వ్యవసాయానికి మరింత ఊతమిచ్చేలా బ్యాంకర్లు పని చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి బ్యాంకర్లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపుహాలులో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం రూ.18,256 కోట్లతో వార్షిక రుణ ప్రణాళికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా 2 వేల కోట్ల రూపాయల అధికంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వార్షిక రుణప్రణాళికను రూపొందించడంపై బ్యాంకర్లను మంత్రి అభినందించారు. ఇదే సందర్భంలో కౌలు రైతులకు, చిరు వ్యాపారులకు, యువతకు సంబందించి రుణ వితరణ మరింత మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రుణాలు సంక్షేమ పథకాల అమలు రుణ లక్ష్యాలపై ఆయన సమీక్షించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు ఇంకా పూర్తికాని దృష్ట్యా లబ్ధిదారులకు రుణాలు చెల్లించాల్సిందిగా నోటీసులు ఇవ్వడం తగదని, ఈ విషయంలో వారిపై ఒత్తిడి తేవద్దని మంత్ సూచించారు. ఇదే సమయంలో టిడ్కో ఇళ్ల రుణాలను సాకుగా చూపి ఇతర రుణాల మంజూరులో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. స్వయం సహాయక సంఘాల మాదిరిగానే ఎఫ్.పి.ఓలు, జె.ఎల్.జి., ఆర్.ఎం.జి. గ్రూపులను ప్రోత్సహించి, కౌలు రైతులకు విరివిగా రుణాలు అందించేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వర్షాలు, వరదల మూలంగా పంటలకు అవసరమైన సస్యరక్షణ, ఎరువుల కొనుగోలు కోసం రైతులకు ఈ సమయంలో రుణ సౌకర్యం అవసరమవుతుందన్నారు. రైతులకు ప్రస్తుతం రుణాలు మంజూరు చేస్తే, వారిని ఎంతో ఆదుకున్నవాళ్ళం అవుతామని, రైతులకు కూడా రుణాలు తిరిగి చెల్లించేందుకు అనువైన పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. పిఎంఈజిపి కింద అందిన దరఖాస్తులు తిరస్కరణకు గల కారణాలను గుర్తించేందుకు స్టాండర్డ్ చెక్ లిస్ట్ ను తయారుచేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి, ఎల్డిఎంతో సంప్రతించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులకు రుణాలు అందించే పథకాలపై ప్రజలలో విస్తృత అవగాహన కలిగించి సద్వినియోగం చేసుకునే బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విద్యార్థుల ఉన్నత విద్య కోసం మంజూరు చేసే విద్యా రుణాల మంజూ రుకు నిర్దేశించిన పరిమితిలో మంజూరు చేసే రుణాలకు సానుకూలంగా వ్యవ హరించాలన్నారు.

**జిల్లా వార్షిక రుణ ప్రణాళిక వివరాలు :**

2024- 25 ఆర్థిక సంవత్సరానికి రూ.18, 256 కోట్లతో వార్షిక రుణ ప్రణాలికను విడుదల చేయగా, మొత్తం ప్రాధాన్యతా రంగాలకు 15 వేల 778 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 2478 కోట్లు కేటాయించడం జరిగింది. సమావేశంలో ఆర్బీఐ ఎల్డివో పి .ఎం. పూర్ణిమ, లీడ్ బ్యాంకు రీజినల్ హెడ్ నాంపల్లి శ్రీనివాస్, డిఆర్డిఎ ఆర్. విజయ రాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు,ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, మత్స్య శాఖ జేడీ నాగ లింగాచారి, బి.సి., కార్పొరేషన్ ఈడీ ఎన్.పుష్పలత, జిల్లా మైనారిటీస్ అధికారి కృపావరం, సెరీకల్చర్ డిడి శ్రీవాణి, ఎల్డిఎం డి. నీలాద్రి, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంతకు ఎలాంటి క్రేజ్, ఫ్యాన్ బేస్, ఫాలోయింగ్ ఉందో అందరికీ తెలిసిందే. 14 ఏళ్ల సినీ కెరీర్ లో ఎన్నో విజయాలు సాధించింది. మరెన్నో ప్రశంసలు అందుకుంది. అన్నిటి

# ట్రెండీ డ్రెస్ లో సామ్

కన్నా.. వేరే లెవెల్ లో పాపులారిటీ దక్కించుకుంది. ప్రభాస్ మినహా టాలీవుడ్ స్టార్ హీరోలందరితో ఆడిపాడింది. ఆమె యాక్ట్ చేసిన చిత్రాలు దాదాపు అన్నీ బాక్సాఫీస్ వద్ద మంచి హిట్స్ గా నిలిచాయి. చివరగా ఖుషి సినిమాతో సందడి చేసింది సామ్. యశోద మూవీ టైమ్ లో మయోసైటిస్ బారిన పడ్డ సమంత.. ఆ తర్వాత చికిత్స తీసుకుంది. తన చేతిలో ఉన్న ప్రాజెక్ట్స్ ను కంప్లీట్ చేసి విదేశాలకు వెళ్ళింది. ట్రీట్మెంట్ తో పాటు రెస్ట్ తీసుకుంది. ఆధ్యాత్మిక పర్యటనల్లో మునిగితేలింది. ప్రకృతిని ఆస్వాదిస్తూ గడిపింది. రీసెంట్ గా ఇండియాకు వచ్చింది. హెల్త్ సెట్ అవ్వడంతో మళ్ళీ సినిమాలతో బిజీ అయ్యేందుకు సిద్ధమైంది. తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పై మా ఇంటి బంగారం పేరుతో మూవీ అనౌన్స్ చేసింది. అయితే సామ్.. త్వరలో సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఆ సిరీస్.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. రీసెంట్ గా ఆ సిరీస్ ప్రీమియర్ ను లండన్ లో ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి సమంత అటెండ్ అయింది. సింపుల్ ప్లెయిన్ కలర్ డ్రెస్ వేసుకున్న అమ్మడు.. అక్కడ ఎట్రాక్షన్ గా నిలిచింది. అందుకు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్లెయిన్ ట్రెండీ డ్రెస్ లో సమంత అదిరిపోయింది. క్రేజీ పోజులతో మైండ్ బ్లాక్ చేసింది. సింపుల్ గా కనిపిస్తూనే ఆకట్టుకుంది. ప్రస్తుతం సామ్ పిక్స్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఫోటోస్ అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఏ ఔట్ ఫిట్ అయినా అమ్మడు సూపర్ అని చెబుతున్నారు. లైక్స్ కొడుతూ కామెంట్ సెక్షన్ నింపుతున్నారు. మరోవైపు, సిటాడెల్ వెబ్ సిరీస్ కోసం సామ్ చాలా కష్టపడింది. అనేక విద్యలు నేర్చుకుంది.

సినీ వాయిస్ CINEMA

# ఎవరీ మరాఠా సుందరి?



నదియా, ఇంద్రజ, పంకజం రోజులు పోయాయ్! ఇప్పుడు కొత్త కొత్త క్యారెక్టర్ నటీ మణులు తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. ఇప్పుడు తెలుగు సినిమాకి పరిచయం అవుతున్న మరాఠా సుందరి శృతి.పి. మరాఠే గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో శృతి నటించారు. దేవరలో తారక్ తండ్రి కొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తుండగా, ఈ సినిమాలో కొడుకు పాత్ర కోసం జాన్వీ కపూర్ ని ఎంపిక చేసుకున్నారు కొరటాల. తండ్రి పాత్ర అయిన దేవర కు భార్యగా మరాఠీ నటి శృతిని తీసుకు న్నారు. శృతి మరాఠీ గుజరాత్ లో జన్మించి మరాఠా సినీరంగంలో తనదైన ముద్ర వేసారు. అయితే ఇప్పటికే పరిచ యం ఉన్న పాపులర్ నటీ మణులతో కాకుండా ఒక కొత్త నటీమణిని ఎంపిక చేసుకోవడానికి కారణం ఆ పాత్రలో ఉన్న యూనిక్ నెస్ అని కొరటాల చెబుతున్నారు. 2008లో సనై చోగడే అనే మరాఠా చిత్రంతో నటిగా ఆరంగేట్రం చేసిన శృతి ఆ తర్వాత కన్నడం, హిందీ, తమిళంలోను నటించింది. ఇప్పుడు తెలుగు తెరకు పరిచయం అవుతోంది. అయితే యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాతో పరిచయం అవుతుండడం ఈ భామ అదృష్టం అని చెప్పాలి. ఎన్టీఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియా పేజీల్లో శ్రుతి వేగంగా వైరల్ అయిపోతోంది.

తెలుగులో ప్రవేశిస్తున్న జాన్వీ కపూర్ తో సమానంగా ఈ అమ్మడికి మంచి గుర్తింపు దక్కనుంది. శృతి మరాఠీ అందచందాలు, హావభావాలకు యూత్ ఫిదా అయిపోతుండడం విశేషం. మరాఠా సుందరి ఇన్ స్టా పేజీ శృతి పి మరాఠీ నుంచి చాలా ఫోటోలను ఇప్పుడు అభిమానులు వైరల్ చేస్తున్నారు.

# మహేష్ తో ఇండియా భామకి ఛాన్సే లేదు!



సూపర్ స్టార్ మహేష్ -రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న సినిమా గురించి ఏ క్షణమైనా ఎలాంటి అప్ డేట్ అయినా వచ్చే అవకాశం ఉంది. వచ్చే నెలలో దసరా సందర్భంగా సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ తప్పక వస్తుందనే అంచనాలు భారీగా ఉన్నాయి అభిమానుల్లో. అయితే ఇందులో మహేష్ సరసన ఛాన్స్ అందుకునే భామ ఎవరు? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజమౌళి సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి రాకుమారుడు సరసన హీరోయిన్ ఎవరవుతారు? అన్న దానిపై దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో చాలా మంది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వినిపించింది. దీపికా పదుకోణే పేరు కూడా తెరపైకి వచ్చింది. కానీ ఆమె కల్కి లో లాక్ అవ్వడంతో రాజమౌళి ఆ ఛాన్స్ తీసుకోరని డిసైడ్ అయిపోయారు.

ప్రియాంక చోప్రా ఇలా టాప్ హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మరికొన్నిరోజులకు ఇది అంతర్జాతీయ ప్రాజెక్ట్ కాబట్టి బాలీవుడ్ భామల్ని ఎందుకు తీసుకుటారని ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో కొంతమంది హాలీవుడ్ భామల పేర్లు సైతం తెరపైకి వచ్చాయి. ఇండోనేషియా తార చెల్సియా ఎలిజిబెత్ తో పాటు మరో ఇద్దరు భామల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. తాజా అప్ డేట్ ఏంటి? అంటే సినిమాలో హీరోయిన్? అన్నది కేవలం హాలీవుడ్ నుంచే తీసుకుంటు న్నారుట. బాలీవుడ్ ఆలోచనే రాజమౌళికి లేదని ఆయన సన్నిహిత వర్గాల నుంచి లీకైంది.

# పాఠశాలలకు, ఆస్పత్రికి
# రూ. 2,50,000 వితరణ సేవలు

- 2,002 విద్యార్థుల బస్సు పాసులకు రూ. 1,10,00
- పాఠశాల కార్పస్ ఫండ్ కు రూ. 50,000 వితరణ
- ఆస్పత్రికి రెండు ఏసీ మెషీన్లకు 90,000 వితరణ
- శంఖవరం వ్యాపారి కొత్తుం నాగు ఉదారత్వం

**శంఖవలరం, విశ్వం వాయిస్ న్యూస్**

జన్మ నిచ్చిన కన్న తల్లిని, జన్మించిన ఊరుని మరువ కూడదు అంటారు మన పెద్దలు. ఆ మాటను గుర్తు ఉంచుకుని సొంత ఊరుకి కొంత మేలు చేస్తున్నాడు కుటీర పరిశ్రమ వ్యాపార రీత్యా తునిలో స్థిరపడిన కొత్తుం నాగు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గంలోని మండల కేంద్రం శంఖవరం నకు చెందిన నాగు తన తండ్రి పేరున కొత్తుం బుల్లియ్య చారిటబుల్ ట్రస్ట్ వేదికగా శంఖవరం, రౌతులపూడి, తుని, తొండంగి మండలాల్లో పేద వర్గాలకు గత కొన్నేళ్లుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తోన్న నాగు తాజాగా గురువారం తాజాగా రూ. 2,50,000 ఆర్థిక వ్యయంతో స్థానిక జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలకు, విద్యార్థులకు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థానిక జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో వివిధ సేవలను నాగు అందించారు. బెండపూడి, కత్తిపూడి, శంఖవరం, రౌతులపూడి, ములగపూడి, కోటనందూరు గ్రామాల్లోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లోని 2,000 మంది విద్యార్థులకు రూ. 1,000,00 వ్యయంతో ఆర్టీసీ ఉచిత బస్సు పాసుల సౌకర్యాన్ని కొత్తుం నాగు కల్పించారు. విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుండగా ఒక్కో బస్సు పాసు గుర్తింపు కార్డు కొనుగోలుకు రూ. 50 లు చొప్పున వ్యయం అవుతోంది. అయితే పేద విద్యార్థులకు ఈ భారాన్ని తగ్గించే ఉద్దేశంతో ఆ ఖర్చును రెండేళ్ళుగా కొత్తుం నాగు తన విరాళంగా భరిస్తూ వస్తున్నారు. ఇది మూడో ఏడాది. ఇది గాక శంఖవరం నకు చెందిన ఇద్దరు డిగ్రీ విద్యార్థులకు తునికి ఏడాది కాలానికి ఒక్కొక్కరికీ రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 10,000 లతో రెండు బస్సు పాసులను తన విరాళంగా కొత్తుం నాగు కొనుగోలు చేసారు. శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు



ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతిలో ర్యాంకుల విద్యార్థులను తయారు చేయాలన్న సత్సంకల్పంతో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థికి రెండేళ్లుగా రూ. 50,000 లతో ల్యాప్ ట్యాప్ ను కొనుగోలు చేసి బహుమతిగా కొత్తుం నాగు అందిస్తూ వస్తున్నారు. అయితే ఈ సంప్రదాయానికి భిన్నంగా రెండో ఏటి (మార్చి 2024) ల్యాప్ టాప్ కు బదులుగా రూ. 50,000 లను పాఠశాల అభివృద్ధికి పెట్టుబడి నిధి (కార్పస్ ఫండ్) గా నాగు సమకూర్చారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయ కుడు పర్వత సురేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ఈ 2002 బస్సు పాసులను, అలాగే పాఠశాల యాజమా న్యానికి కార్పస్ ఫండ్ ను కొత్తుం నాగు పంపిణీ చేయించారు. అలాగే నానాటికీ ఎండలు మండి పోతూన్న నేపథ్యంలో శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు ఏసి మెషీన్లు సౌకర్యం ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించిన నాగు రెండింటిని తన వంతు విరాళంగా సమకూర్చడానికి నాగు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వీటిని త్వరలోనే ఏర్పాటు చేయడానికి నాగు అంగీకరించారు. ఇదే విషయాన్ని పర్వత సురేష్ ద్వారా సభలో కొత్తుం నాగు ప్రకటింప చేసారు.

**3 నెలల్లో శంఖవరం బడుల సమస్యలు పరిష్కారిస్తా - విద్యాశాఖా మంత్రి లోకేష్**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ... తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత శంఖవరంలోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల,




ఆదర్శ పాఠశాల(కళాశాల), కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ. శాఖల మంత్రి నారా లోకేష్ కు తన తొట్ట తొలి విజ్ఞాన పత్రాన్ని అందించి సమస్యలను వివరించి, చర్చించా మన్నారు. తనకు మూడు నెలల సమయం ఇవ్వండని మంత్రి లోకేష్ గడువు కోరారు అన్నారు. ఆ తర్వాత ఈ పాఠశాలల సమస్యలు అన్నింటినీ పరిష్కరిస్తానని లోకేష్ హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే వెల్లడించారు. పర్వత సురేష్ విజ్ఞప్తికి బదులుగా ప్రతి స్పందిస్తూ ... శంఖవరం - వేళంగి బస్సు రవాణా సేవలను త్వరలోనే పునరుద్ధ రించేందుకు, రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సభికులకు హామీ ఇచ్చారు. జన్మించిన ఊరును మరచి పోకుండా వివిధ సామాజిక సేవలను చేస్తోన్న కొత్తుం నాగును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సేవలకు తన కృతజ్ఞతలు తెలిపారు. చాలా మంది గ్రామానికి ఎంతో మేలు చేయాలని అనుకుంటారని, వారిలో కొందరు చేయలేరని, నాగు తన చేతల్లో చేసి చూపిస్తున్నారని మెచ్చుకున్నారు. నాగు కొన్ని గ్రామాలకే గాక మరిన్ని గ్రామాలకు ఆయన సామాజిక సేవలను విస్తరించి పేద ప్రజలకు మరింత మేలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం ఆరంభంలో ఎమ్మెల్యేకు పూల మొక్కను బహుమతిగా అందించి కొత్తుం నాగు స్వాగతం పలుకగా, హాజరైనందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యేను పాఠశాల యాజమాన్యం కార్యక్రమం ముగింపులో ఘనంగా పౌర సన్మానం చేసి సత్కరించింది. ఈ కార్యక్రమంలో తుని ఆర్టీసి డిపో మేనేజర్ ఎన్.కిరణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ జి.జి.వి. రమణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పి.ఎన్. రావు, జి.ఎన్.రావు, శేఖర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఎన్.డి.ఏ. శ్రేణులు పాల్గొన్నారు.

### వంగలపూడి సచివాలయంలో
# సామూహిక సీమంతాలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామ సచివాలయంలో గ్రామసభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణీలకు ఒడి నింపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.పెద్ద లక్ష్మి, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ సెక్రెటరీ సుజాత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గర్భిణులు ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చేందుకు సమతుల ఆహారం తీసుకోవాలని రక్తహీనతకు గురికాకుండా పోషకాహారం తీసుకోవాలని పండ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరల ప్రాముఖ్యత గురించి పెద్దలక్ష్మి అవగాహన కలిగించారు. అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కె పెద్దలక్ష్మి, పంచాయితీ ప్రెసిడెంట్ అన్నపూర్ణ, సెక్రటరీ సుజాత, జి. నీరజాక్షి, ఎస్.మణి, ఎస్ సత్య గౌరీ, ఎస్. వేణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### శ్రీవరసిద్ధి వినాయక ఆలయం వద్ద
# మహా అన్నప్రసాదం వితరణ

**5000 మంది భక్తులు అన్న ప్రసాద స్వీకరణ**
**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 13వ వార్డు, తాడితోట ఎం.జి మార్కెట్, తూర్పు గేటు ఎన్. వి. ఆర్. స్కూల్ వద్ద వేంచేసి ఉన్న వరసిద్ధి వినాయక ఆలయం వద్ద గణపతి నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ హాజరై భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 5,000 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు





రాయి అప్పన్న బాబు, నడిపల్లి త్రినాథ్ రావు, నాలం బాబురావు, సుధాకర్, నీల జ్యోతి బాబు, గ్రంధి సూర్యారావు, ఎస్. బి. శ్రీను, స్వామి భక్తులు, విరాళాలు ఇచ్చిన దాతలు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No 3-168, Pedda Brahmangaruveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com